


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 29-02-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 149 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కెమికల్ వ్యర్థాల తొలగింపు




-------→ వార్త 8వ పేజీలో.. ←-------

## 2021 జూన్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలి

### పోలవరం పనులపై సీఎం సమీక్ష

### స్పిల్‌వే పనులు పూర్తి కావాలి..

### అధికారులకు సీఎం జగన్ మార్గనిర్దేశనం

పశ్చిమగోదావరి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. ఏరియల్ సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను వీక్షించారు. స్పిల్‌వే, కాఫర్ డ్యామ్ పనులను పరిశీలించిన సీఎం వైఎస్ జగన్.. 2021 జూన్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేయడంపై అధికారులు, ఇంజనీర్లకు మార్గనిర్దేశనం చేశారు. ఈమేరకు కార్యాచరణ ప్రణాళికపై సీఎం వైఎస్ జగన్ అధికారులతో నిశితంగా మాట్లాడారు. ప్రాజెక్టు పరిశీలన తర్వాత అధికారులు, ఇంజినీర్లు, కాంట్రాక్టు సంస్థలు, స్థానిక ప్రజా ప్రతినిధులతో సీఎం సమీక్ష చేపట్టారు. పోలవరం ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యమైందని పేర్కొన్న సీఎం వైఎస్ జగన్.. గడువులోగా ప్రాజెక్టు పనులు పూర్తి కావాలన్నారు. ఆ మేరకు కార్యచరణ రూపొందించాలని అధికారులు ఆదేశించారు.



#### జూన్ కల్లా స్పిల్‌వే పనులు పూర్తి కావాలి..

2021 సీజన్‌కు ప్రాజెక్టు అందుబాటులోకి తీసుకువస్తే ప్రయోజనకరంగా ఉంటుందని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. దీనివల్ల పంటలకు నీటిని అందించే వీలుంటుందని చెప్పారు. గతంలో ప్రణాళిక లోపం, సమన్వయ లోపం, సమచారం లోపం ఉందని గుర్తుచేశారు. దీనివల్ల గత సీజన్‌ను కోల్పోయామని.. ఈ సారి అలాంటి పరిస్థితి రాకూడదని ఆదేశించారు. జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కూడా ప్రాజెక్టు పనులు జరగాలని తెలిపారు. పనులు జరగడానికి ఉన్న అడ్డంకులపై దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్పిల్ వే పనులు జూన్ కల్లా పూర్తి కావాలని, అదే వేగంతో అప్రోచ్ ఛానల్ కూడా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జూన్ నాటికి స్పిల్‌వేను అందుబాటులోకి తీసుకువస్తే.. నదిలో నీటిని స్పిల్‌వే మీదుగా తరలించే అవకాశం ఉంటుందన్నారు.



#### ఢిల్లీలో ప్రత్యేక అధికారిని ఉంచాలి..

అదే విధంగా జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యామ్ పనులు జరగాలంటే కాఫర్ డ్యామ్‌లో తరువాయి 2లో..

## బాబు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

- కడప రౌడీలని నిరూపిస్తే రాజీనామా చేస్తా
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉందా? లేదా?
- విశాఖకు ఒక్క పరిశ్రమైనా తీసుకొచ్చారా?
- చంద్రబాబుకు మంత్రి అవంతి శ్రీనివాస్ సవాల్



విశాఖ సిటీః చంద్రబాబు తన స్వార్థం కోసం ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మంత్రి అవంతి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని అస్థిర పరచాలని చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. విశాఖలో టీడీపీకి చెందిన నలుగురు శాసనసభ్యులు ముందు విశాఖకు రాజధానికి అనుకూలమని చెప్పి ఇప్పుడు యూటర్న్ తీసుకున్నారని విమర్శించారు. ప్రజలు స్వచ్ఛందంగా విమానాశ్రయానికి వచ్చి ప్రతిపక్షనేతను అడ్డుకున్నారని తెలిపారు. పోలీసులు

## మార్చి 5నుంచి శ్రీవారి ఆలయంలో విశేష ఉత్సవాలు



తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానంలో మార్చి నెలలో శ్రీవారికి విశేష ఉత్సవాలు జరగనున్నట్లు టీటీడీ పేర్కొంది. కలియుగ వైకుంఠంగా భాసిల్లుతున్న తిరుమలలో నిత్యకల్యాణం పచ్చతోరణంగా తరువాయి 2లో..

### కడప రౌడీలను చూపిస్తే

## రాజీనామా చేస్తా

- పబ్లిసిటీ కోసమే దిగజారుడు రాజకీయాలు
- ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించవద్దు
- వీధి రౌడీలు మీరా.. మేమా
- నగరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆర్‌కే రోజా



చిత్తూరు : పబ్లిసిటీ కోసం చంద్రబాబు ఎంత దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడో చేప్పుకోవడానికే సిగ్గుచేటుగా ఉందని నగరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆర్‌కే రోజా వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలో చంద్రబాబు పర్యటనను ప్రజలు అడ్డుకుంటే.. ఆ నిందను ప్రభుత్వం మీదకు నెట్టడం దారుణమన్నారు. దీనికి సంబంధించిన సంఘటనల వీడియోలు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని, అందులో ఎక్కడైనా కడప రౌడీలను చూపిస్తే రాజీనామా కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించవద్దని హితవు పలికారు. బినామీల పేరు మీద కొన్న భూముల విలువ తగ్గిపోతుందని ప్రశాంతంగా ఉన్న అమరావతిని బాబు అగ్నిగుండంలా మార్చారని మండిపడ్డారు. చిత్తూరు జిల్లా నగరిలో ముఖ్యమంత్రి తరువాయి 2లో..

### జైళ్లలో సంస్కరణలు తీసుకురావడమే

## ప్రభుత్వ ఉన్నతాశయం

### స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన హోంమంత్రి సుచరిత



వైస్సార్ కడప: రాష్ట్రంలోని అన్ని జైళ్లలో సంస్కరణలు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఉన్నత ఆశయంతో పనిచేస్తోందని హోంమంత్రి మేకతోటి సుచరిత అన్నారు. జైళ్లలో ఖైదీలకు సన్న బియ్యం కావాలని అడుగుతున్నారని, ఈ విషయాన్ని సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్తామమని చెప్పారు. కడప కారాగారంలో స్కిల్ డెవవలప్ మెంట్ సెంటర్‌ను శుక్రవారం ఆమె ప్రారంభించారు.

డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, కొరుముట్ల శ్రీనివాస్, కలెక్టర్ హరి కిరణ్, జైళ్ల డీజీ మొహమ్మద్ అషన్ రజా, ఎస్పీ అన్బురాజన్, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు తయారుచేసిన వివిధ రకాల వస్తువులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను హోంమంత్రి పరిశీలించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 4 కోట్ల 70 లక్షల రూపాయలతో మోడ్రన్ స్కిల్ డెవలప్‌మెంట్ యూనిట్‌కు శుక్రవారం శంకుస్థాపన చేయడం జరిగింది. ఇలాంటి స్కిల్ డెవలప్‌మెంట్ యూనిట్ స్విట్జర్లాండ్‌లో మాత్రమే ఉంది. దేశంలోనే మొదటిసారిగా కడప జైలులో ఈ టెక్నాలజీని ప్రవేశపెట్టాం. జైలులో ఏళ్ల తరబడి శిక్ష అనుభవిస్తూ.. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేసే అంశంపై ముఖ్యమంత్రితో చర్చిస్తాం. జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు బయటకు వెళ్లిన తరవాత స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఉన్నత జీవితం గడపాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. ఖైదీలు తయారు చేస్తున్న వస్తువులు బహిరంగ మార్కెట్‌లోని వస్తువులతో పోటీ పడుతున్నాయి. జైళ్లలో నాణ్యతతో కూడిన వస్తువులు తయారు చేస్తున్నారన్న గుర్తింపు వచ్చింది.

కడప జైలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్‌లో క్వాలిటీ పెట్రోల్ లభిస్తోందని చెబుతున్నారు. జైలులో ఇప్పటికే డైరీ యూనిట్, బ్రిక్స్ తయారీ, ఫినాయిల్, సోప్, డిటర్జెంట్స్, బేకరీ ఫుడ్ ఐటమ్స్, టైలరింగ్, అగరబత్తీలు తయారు చేస్తున్నారని హోంమంత్రి పేర్కొన్నారు.




### చంద్రబాబుకు అమరావతి తప్ప..

## రాష్ట్రాభివృద్ధి అవసరం లేదు

### అనకాపల్లి వైకాపా ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్



విశాఖపట్నం :విశాఖలో చంద్రబాబుకు ప్రజాగ్రహం కనిపించిందని అనకాపల్లి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ అన్నారు. చంద్రబాబును ప్రజలను అడ్డుకుంటే ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తుందని, ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు ఎల్లో మీడియాకు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. శుక్రవారం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర సమగ్రాభివృద్ధి చంద్రబాబుకు అవసరం లేదని, ప్రజలను రెచ్చగొట్టి బాబు లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. టీడీపీ హయాంలో విశాఖలో భూరికార్డులు తారుమారు అయ్యాయని మండిపడ్డారు. చంద్రబాబుపై టీడీపీలోని ఓ వర్గం వారే చెప్పులు వేసినట్లు ఆ పార్టీ నేతలు అంటున్నారని పేర్కొన్నారు. పులివెందుల నుంచి ఒక్కరు వచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని, ఏం జరిగినా పులివెందుల పేరు చెప్పడం చంద్రబాబుకు అలవాటు అయిపోయిందని గుడివాడ అమర్నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్లో మీడియాతో ఉత్తరాంధ్రపై చంద్రబాబు విషం కక్కుతున్నారని.. అందుకే ప్రజలు బాబును అడ్డుకున్నారని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను చంద్రబాబు తరువాయి 2లో..

# విద్యార్థి దశ నుంచే శాస్త్ర సాంకేతిక రంగం పట్ల ఆసక్తి చూపాలి

## నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్



నర్సీపట్నం: విద్యార్థి దశ నుంచే శాస్త్ర సాంకేతిక రంగం పట్ల ఆసక్తి చూపాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. శుక్రవారం నర్సీపట్నంలోని పెదబొడ్డేపల్లి సెయింట్ ఆన్స్ స్కూల్ ఆవరణలో పిఆర్‌టియు ఆధ్వర్యంలో రూరల్ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశలో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల అవగాహన పెంపొందించడానికి సైన్స్‌ఫేర్‌లు దోహదపడతాయన్నారు. విక్రమ్ సారాభాయ్, అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అబ్దుల్ కలాం చెప్పినట్టుగా విద్యార్థులు కలలు కనాలి, వాటిని సాకారం చేసుకోవటానికి ఉన్నతంగా ఆలోచించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, పథకాల ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. నాడు నేడు పథకం ద్వారా విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారన్నారు. ఏ విద్యార్థి ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో ప్రతి విద్యార్థి బడికి రావాలనే ఆలోచనతో మధ్యాహ్న భోజన పథకంలో మార్పులు తీసుకువచ్చారన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు వివిధ పాఠశాలల నుంచి తయారు చేసిన ప్రాజెక్టులతో విద్యార్థులు వచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు డిజి.నాథ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ప్రారంభం



గొలుగొండ : మండలంలోని పాకలపాడులో నూతనంగా నిర్మించిన శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రారంబోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ విశ్వబ్రాహ్మణ కుటుభీకులు గ్రామ ప్రజలు సహాయ సహకారాలతో నిర్మాణం చేపట్టినట్లు ఆలయ కమిటీ తెలియజేసారు. నేడు ప్రపంచంలో జరుగుతున్న వింతలు విశేషాలు, భూతభవిష్యత్ కాలం రచించి ప్రపంచానికి తెలియజేసిన మహాత్ముడు వీరబ్రంహ్మేంద్రస్వామి అని ఇప్పడు ప్రపంచాన్ని వణి కిస్తున్న భయంకరమైన కరోనా వైరస్ గురించి ఆనాడే కాల జ్ఞానంలో స్వామి లిఖించారని తెలియజేశారు. వేకువజామున మహిళలు భక్తులు ఆలయానికి వచ్చి స్వామి సహస్రనామాలతో కీర్తించి వేధ పండితులచే శాస్త్రోక్తంగా ప్రాణప్రతిష్ఠ చేసారు. చుక్కా వెంకటరమణ దంపతులచే పూజా కాంకర్యాలు నిర్వహించారు. సుమారు 3వేల మందికి అన్నదానం చేశారు.

# మినుము, పెసర పంటలకు బీమా వర్తింపు

నాతవరం : ప్రకృతి వైపరీత్యాల వల్ల ఆరుతడి పంటలు నష్టపోయిన రైతులను వైయస్సార్ పంటల బీమా పథకం ద్వారా ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా ముఖ్య గణాంక అధికారి గేదెల రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది మినుము, పెసర పంటలు వేసిన తర్వాత అధికంగా వర్షాలు కురియడంతో పైరు ఏపుగా పెరిగిపోయిందన్నారు. మంచు అధికంగా కురియడంతో పూత పూర్తిగా మాడిపోయిందన్నారు. పంట కోత ప్రయోగం ద్వారా దిగుబడిని గుర్తించి అందుకు తగ్గట్టుగా రైతులకు వైయస్సార్ పంట బీమా పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తామన్నారు.

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో

# వ్యాధి నిరోధక టీకాలు



గొలుగొండ : మండలంలోని రావణాపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆద్వర్యంలో ఇనాఫ్ ట్యాగింగ్, గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. పశు వైద్యుల సలహా మేరకు గోపాల మిత్రులు పశుసంవర్ధక శాఖ సిబ్బంది గ్రామ వాలంటీర్ ఆధ్వర్యంలో పశువులకు వ్యాధులు రాకుండా ఈ టీకాలు వేస్తున్నామని గోపాలమిత్ర అప్పలనాయుడు తెలియజేశారు. సుమారు 200 పశువులకు ఆధార్ నమోదు చేసి ట్యాగింగ్ వేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది శ్రీరామ్మూర్తి, గోపాలమిత్రులు శ్రీనివాసరావు, గంగరాజు, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# యువజనోత్సవాలతో సాంస్కృతిక వికాసం సాధ్యపడుతుంది



సిందియా/ములగాడ : యువజనోత్యవాలతో సాంస్కృతిక వికాసం సాధ్యపడుతుంది కళలు సజీవంగా వర్ధిల్లు తాయని జాతీయ సేవాపథకం ఆంధ్ర విశ్వవిద్యాలయం సమన్వయ కర్త డాక్టర్. ఎస్.హరనాధ్ స్పష్టం చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవాపథకం సెమినార్ హాల్లో ఇటీవల రాష్ట్ర స్థాయి జాతీయ సేవాపథకం యువజనోత్యవాలలో పాల్గొని ప్రతిభ చూపిన వాలంటీర్ల అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనేక అంశాలలో 16 విశ్వవిద్యాలయలతో పోటీ పడి ప్రశాంశనీయమైన ప్రతిభ చూపిన వలంటీర్లు ఆంధ్ర విశ్వవిద్యాలయం నకు గర్వకారణం అని అన్నారు. ముఖ్యంగా శాస్త్రీయ న ృత్యం లో ప్రతిభను కనబర్చి మొదటి బహుమతి ని గెలిచిన ఏంజిలిన,మిమిక్రీలో ప్రతిభను కనబర్చి మొదటి బహుమతి ని గెలిచిన శ్రీకాంత్ ను ఆయన అభినందించారు. అనంతరం వారికి ప్రశంసా పాత్రలను అంద జేశారు. ఈ కార్య క్రమంలో జాతీయ సేవాపథకం ప్రోగ్రాం అధికారిణి ఇ. పి ఎస్. భాగ్యలక్ష్మి ,ప్రోగ్రాం అధికారులు, వలాంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సైకాలజిస్టుల నియామకాలు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : సైకాలజీ విభాగంలో నేడు స్కూల్ కౌన్సెలర్, సైకాలజిస్టుల నియామకాలకు ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఆచార్య ఎం.వి.ఆర్ రాజు తెలిపారు.

# మార్చి 3 న యుటిఎఫ్ మహాధర్నా-సభను విజయవంతం చేయాలి

**యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు**



అచ్యుతాపురం : ఉపాధ్యాయ సమస్యలపై జిల్లా కేంద్రాలలో మార్చి 3 న యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నా - సభను విజయవంతం చేయాలని యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ నాయకులు మహాధర్నా - సభకు సంబంధించిన గోడపత్రికను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రాలలో మహాధర్నా - సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన జిల్లా ఉపాధ్యక్షురాలు వి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

# శాస్త్ర పరిశోధనలు దేశ ఆర్థిక ప్రగతికి కీలకం

## జాతీయ సైన్స్ దినోత్సవంలో గీతం వైస్ ఛాన్సలర్




సాగర్‌నగర్: విజ్ఞాన శాస్త్ర పరిశోధనలు దేశ ఆర్థిక ప్రగతికి కీలకమైనవని, సైన్స్ కోర్సులు అభ్యసించే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలంయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. 34వ జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మానవ పరిణామ క్రమంలో, సమాజ అభివృద్ధిలో శాస్త్ర పరిశోధనలు ప్రముఖ పాత్ర పోషించాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నూతన విజ్ఞాన శాస్త్రాలైన బయోటెక్నాలజీ, నానోటెక్నాలజీ వంటివి ప్రోత్సాహించడానికి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసిందన్నారు. తెలివితేటలలో పురుషుల కంటే మహిళలే పై చేయిగా ఉంటారని వివిధ పరిశోధనలలో వెల్లడైందన్నారు. నేషనల్ సైన్స్‌డే సందర్భంగా "మహిళాశాస్త్రవేత్తలకు" గుర్తింపు నివ్వాలని నిర్ణయించడం వారిని మరింతగా ప్రోత్సహించగలదన్నారు.

గీతం ఛీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ పి.ఎన్.కృష్ణ మాట్లాడుతూ దేశంలోని ఆటోమొబైల్, ఔషధ రంగాలలో మెరుగైన పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. విశ్వవిద్యాలయాలలో జరిగే పరిశోధనలు పారిశ్రామిక ఉత్పత్తులుగా మారి ఆర్థిక ప్రయోజనాలను చేకూర్చాలన్నారు. దేశ తలసరి ఆదాయంలో కేవలం 0.2 శాతం మాత్రమే పరిశోధన అభివృద్ధికి ప్రభుత్వం కేటాయిస్తోందని దీనిని కనీసం 2 శాతానికి పెంచితే శాస్త్ర పరిశోధనలకు కొత్త ఊపిరి ఇంస్తుందన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న వివిధ పరిశోధనా కేంద్రాల వివరాలను ఆయన తెలియజేశారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ గౌరవ ప్రొఫెసర్ పి.వాణి మాట్లాడుతూ గడచిన రెండు దశాబ్ధాలలో దేశంలోని శాస్త్ర విజ్ఞాన రంగంలో మహిళల సంఖ్య పెరిగిందన్నారు. అంతరిక్ష ప్రయోగాల నుంచి ఆరోగ్య శాస్త్రాల వరకు మహిళలు ప్రశంసనీయ అధ్యయనాలు జరుపుతున్నారని తెలిపారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంకోసీక్ బయో ప్రైవేటు లిమిటెడ్ సంస్థ సిఇఓ డాక్టర్ పి.రమేష్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డైరక్టర్ ప్రొఫెసర్ వి.కామేశ్వరావు తదితరులు పాల్గోని సైన్స్ పరిశోధనల ప్రగతిని వివిరించారు. కార్యక్రమంలో డాక్టర్ విజయరేఛల్ తదితరులు పాల్గోన్నారు.

మొదటి పేజీ తరువాయి

# పోలవరం పనులపై సీఎం సమీక్ష

ఇప్పుడున్న ఖాళీలను కూడా భర్తీచేయాల్సి ఉంటుంది. కాఫర్ డ్యామ్ పనులు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తిచేయాల్సి ఉంటుంది. మరోవైపు కాఫర్ డ్యామ్ పూర్తిచేసేసరికి ముంపు పెరుగుతుంది. అందువల్ల ముంపు ప్రాంతాల నుంచి ప్రజలను తరలించాలి. అందుకే సహాయ పునరావాస పనులపై ఇప్పటినుంచే దృష్టిపెట్టి ఆ పనులను ప్రారంభించాలి. పనుల డిజైన్లు అనుమతుల్లో ఆలస్యం కాకుండా ఉండాలంటే.. వాటిపై ప్రత్యేకమైన దృష్టిపెట్టాలి. వీటి ఫాలో అప్‌కోసం, సత్వరంగా అనుమతులు తెప్పించుకోవడం కోసం ఢిల్లీలో ఒక అధికారిని ఉంచాలి. డ్రాయింగులు, డిజైన్ల అనుమతికోసం, లైజనింగ్ కోసం ఒక అధికారిని పూర్తిగా పెట్టండి. స్పిల్‌వే ఛానల్‌లో మొన్నటి వరద కారణంగా... బాగా సిల్ట్ పేరుకుపోయింది. దీనివల్ల ఎక్కడ కాంక్రీట్‌చేశారు, ఎక్కడ చేయలేదన్నది గుర్తించడం చాలా కష్టంగా ఉంటుంది. తర్వాత కాలంలో ఈ సిల్ట్ మరింతంగా పెరుగుతుంది. దీనికోసం సరైన పరిశోధన చేసి.. ఎక్కడ కాంక్రీట్ చేశారు, ఎక్కడ చేయలేదన్నదీ ఇప్పుడే గుర్తించాలి. పనులు వేగంగా జరగడానికి ఇది ఉపయోగపడుతుంది. గతంలో అప్రోచ్ ఛానల్ కూడా చేయకపోవడంవల్ల.. ఈ సిల్ట్ వచ్చి పేరుకుపోయింది. కుడి, ఎడమ కాల్వలను అనుకున్న లక్ష్యంలోగా వినియోగంలోకి తీసుకు రావడానికి చర్యలు తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. రెండు వైపులా టన్నెల్ తవ్వకం పనుల ప్రగతిని సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు.

***ఫోకస్‌గా ముందుకు సాగాలి..***

జూన్ కల్లా రైట్ మెయిన్ కెనాల్ కనెక్టివిటీ పూర్తవుతుందని అధికారులు ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌కు చెప్పారు. రైట్ మెయిన్ కెనాల్ టన్నెల్‌లో లైనింగ్ కూడా పూర్తువుతుందని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం వైఎస్ జగన్.. జూన్‌కల్లా తప్పకుండా నీరు పోయేలా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఎడమకాల్వ కనెక్టివిటీకి సంబంధించి రెండు ప్యాకేజీల్లో పనులు నడుస్తున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. టన్నెల్‌తోపాటు ఎడమ కాల్వ పనులు కూడా వేగవంతంగా అయ్యేలా చూడాలని తెలిపారు. మళ్లీ నీరు వచ్చి గండ్లు పడే పరిస్థితులు ఉండకూడదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనుకున్న ప్రణాళిక ప్రకారం పనులు ముందుకు సాగాలంటే మనకున్న సమస్యలు, అడ్డంకులు ఏమిటో వాటిని గుర్తించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జూన్ నుంచి అక్టోబరు వరకూ పనులు ఆగిపోకుండా ఉండాలంటే.. ఏయే పనులు కావాలి, వాటికి సంబంధించిన ఏం అనుమతులు కావాలి, ప్రాధాన్యతా క్రమంలో ఏం చేయాలన్నదానిపై ఒక జాబితా రూపొందించుకుని ఫోకస్‌గా ముందుకు పోవాలని సూచించారు. అలాగే స్పిల్‌వే ముందు భాగంలో నిర్మించాల్సిన బ్రిడ్జిపైనా సీఎం పర్యటనలో చర్చ జరిగింది. ఈ బ్రిడ్జిని ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యామ్‌తో అనుసంధానించేలా డిజైన్ చేయాలని.. తద్వారా నాలుగు వరుసల రహదారి ఏర్పడుతుందని అధికారులు సీఎంకు వెల్లడించారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. డిజైన్ ఖరారుచేసి ఆమేరకు పనుల విషయంలో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఈ సంధ్భంగా ఆ బ్రిడ్జికి వైఎస్సార్ గేట్ వే గా పేరుపెట్టాలని ప్రతిపాదన వచ్చింది

***ముంపు ప్రాంతాలపై సీఎం సమీక్ష..***

అదే విధంగా పోలవరం ముంపు ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయ పునరావాస కార్యక్రమాలపైన సీఎం వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. కాఫర్ డ్యామ్‌లో ఇప్పుడున్న ఖాళీలను పూర్తి చేస్తే గోదావరిలో 41.15 మీటర్ల మేర నీరు నిల్వ ఉంటుందని ఈ సందర్భంగా అధికారులు సీఎంకు తెలిపారు. దీనివల్ల వెంటనే 17వేలకుపైగా కుటుంబాలను తరలించాల్సి ఉంటుందని చెప్పారు. దీనిపై సీఎం జగన్ స్పందిస్తూ.. ఆ మేరకు సహాయ పునరావాస పనులపై ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ప్రాధాన్యతా క్రమంలో తరలించాల్సిన వారి వివరాలు సిద్ధంచేసుకోవాలని సూచించారు. ఆర్ అండ్ ఆర్ పనుల కోసం ఒక ప్రత్యేక అధికారిని పెట్టామని సీఎం జగన్ గుర్తుచేశారు. ఒక రూపాయి ఎక్కువ పెట్టినా పర్వాలేదని, ముంపు బాధితుల పట్ల మానవతా దృక్పథంతో ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. ఫిర్యాదులు ఉండకూడదని, మానవతా దృక్పథంతో ఉండాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేయడానికి అవసరమైన డబ్బును అందుబాటులో ఉంచుతామని తెలిపారు. 35 కాంటూరులో కూడా 6 గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని.. వీటిని తరలించాల్సి ఉంటుందని ఈ సందర్భంగా అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దేవీపట్నం మండలంలో 6 గ్రామాలను తక్షణం తరలించాల్సి ఉంటుందన్నారు. భద్రాచలంలో మూడోవిడత ప్రమాద హెచ్చిరిక వస్తే ఈ గ్రామాలు మునుగేవని, కానీ ఇప్పుడు మొదటి ప్రమాదహెచ్చరిక వస్తేనే ఆ గ్రామాలు మునిగిపోతున్నాయని చెప్పారు. దీనిపై సీఎం జగన్ స్పందిస్తూ.. ఆమేరకు సహాయపునరావాస పనులకు సిద్ధం కావాలని ఆదేశించారు. పునరావాలస కాలనీల్లో పనులకు అవసరమైన డబ్బు విడుదల చేస్తామన్నారు.

# కడప రౌడీలను చూపిస్తే రాజీనామా చేస్తా

సహాయనిధి నుంచి 27 మంది లబ్ధిదారులకు రూ. 32 లక్షల 70 వేల రూపాయల చెక్కులను శుక్రవారం రోజా పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కుమారుడిగా ఉండి ఎమ్మెల్యేగా గెలవలేకపోయినా లోకేష్‌కు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురించి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్న ఆయనకు సొంత నియోజకవర్గం కుప్పంలో ఓ రైతు పాస్‌బుక్ కోసం లక్ష రూపాయలు ఇచ్చానని చెప్పడం సిగ్గు చేటు అని విమర్శించారు. ఒక ప్రాంతానికి అన్యాయం చేసి, అభివృద్ధిని అడ్డుకుని, వారిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన చంద్రబాబు మళ్లీ ఆ ప్రాంతానికి వెళితే ఎలా స్వాగతిస్తారనే కామన్ సెన్స్ ఉందా అని ప్రశ్నించారు.

మాట మాటకు 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు తన గవర్నమెంట్‌లో ఎంత అవినీతి, ఎంత అరాచకం జరిగిందనేదానికి ఈ సంఘటన ఉదాహరణ. మీ సామాజిక వర్గంతో అధికార పార్టీ ఎమ్మెల్యేలపై దాడులు చేస్తూ.. అధికారులను భయభ్రాంతులకు గురిచేయిస్తున్నవీధి రౌడీలు మీరా.. మేమా !. ఆరోజు నన్ను నిర్బంధించి కాన్వాయ్‌లో ఎక్కడకు తీసుకు వెళ్లారో కూడా అంతు చిక్కకుండా చేసిన చంద్రబాబు ఈరోజు రాజ్యాంగం పట్ల నిబద్ధత గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వర్ణించినట్లు ఉంది. అప్పుడు అవలంభించని చట్టాలు నేడు గుర్తొచ్చాయా అంటూ చంద్రబాబుపై ధ్వజమెత్తారు.

# మార్చి 5నుంచి శ్రీవారి ఆలయంలో విశేష ఉత్సవాలు

ఏడాది పొడవునా ఉత్సవాలు జరుగుతుంటాయి. ఇందులో భాగంగా మార్చి నెలలో జరగనున్న ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి.

మార్చి 5 నుంచి 9వ తేది వరకు శ్రీవారి వార్షిక తెప్పోత్సవాలు, మార్చి 5న శ్రీ కులశేఖర ఆళ్వార్ వర్ష తిరునక్షత్రం, మార్చి 9న కుమారధార తీర్థ ముక్కోటి, మార్చి 10న లక్ష్మీ జయంతి, మార్చి 21న శ్రీ అన్నమాచార్య వర్థంతి, మార్చి 25న శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం.

# చంద్రబాబుకు అమరావతి తప్ప.. రాష్ట్రాభివృద్ధి అవసరం లేదు

అవమానపరుస్తున్నారని, ప్రజలను రెచ్చగొట్టే లబ్ధి పొందాలని చంద్రబాబు చూస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ఉత్తరాంధ్ర ద్రోహి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు అమరావతి తప్ప.. రాష్ట్రాభివృద్ధి అవసరం లేదు. తన బినామీల కోసమే అమరావతి పేరుతో డ్రామాలు అడుతున్నాడు. ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా చంద్రబాబు మాట్లాడుతున్నాడు. అందుకే ఎయిర్‌పోర్టులో ప్రజాగ్రహం వెల్లువెత్తింది. బాబు, టీడీపీ నేతలు భూదందాలు చేసి వేరే వాళ్లపై నెట్టేస్తున్నారు.

గురువారం విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగింది చూసి జనం కర్మ సిద్ధాంతం అంటున్నారు. చేసిన తప్పుకు వెంటనే శిక్ష ఉంటుందని ఇప్పుడు రుజువైంది. ఇప్పటికైనా ప్రజలకు చంద్రబాబు క్షమపణలు చెప్పాలి. అంటూ టీడీపీ అధినేత చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు.

# బాబు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

ప్రతిపక్ష నేతకు ఇబ్బంది కలగకుండా చూసుకున్నారని మంత్రి ముత్తంశెట్టి తెలిపారు. పులివెందుల నుంచి ఒక్కరు వచ్చినట్లు నిరూపించినట్లైతే తాను రాజీనామా చేస్తానని, లేదంటే చంద్రబాబు రాజీనామా చేస్తారా అని సవాల్ విసిరారు. ఎక్కడి నుంచో మనుషులను తీసుకురావాల్సిన అవసరం తమకు లేదని.. ఉత్తరాంధ్ర ప్రజలే చంద్రబాబును అడ్డుకున్నారని అవంతి చెప్పుకొచ్చారు.

అన్ని జిల్లాలు, ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని అవంతి చెప్పారు. విశాఖ పరిపాలన రాజధానికి టీడీపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలుపుతారో లేదో తేల్చి చెప్పాలన్నారు.

విశాఖ టీడీపీ ఎమ్మెల్యేలు అమరావతికే మద్దతు తెలిపితే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మండలిలో మూడు రాజధానుల బిల్లులను టీడీపీ వ్యతిరేకించడంపై ఉత్తరాంధ్ర ప్రజలు ఆవేశంగా ఉన్నారన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు అమాయకులని చంద్రబాబు అనుకున్నారని.. కానీ ఇది ఉద్యమాలకు పుట్టినిల్లు అని అవంతి శ్రీనివాస్ పేర్కొన్నారు.

టీడీపీ హయాంలో ఒక్కటంటే ఒక్క పరిశ్రమ విశాఖకు తీసుకొచ్చారా అని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రశ్నించారు. విశాఖలో అంతర్జాతీయ పరిశ్రమలు స్థాపిస్తామని చెప్పి విదేశీ ప్రతినిధులను రప్పించి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మంత్రి దుయ్యబట్టారు. పోలీసులు లేకపోతే చంద్రబాబు కదలలేని పరిస్థితి అని, వారే సంపూర్ణ రక్షణ ఇచ్చారని చెప్పారు. పోలీసులు సక్రమంగా విధి నిర్వహణ చేశారన్నారు.

## బీచ్ రోడ్డులో ఇంటిగ్రేటెడ్ న్యూట్రిషన్ ప్రాజెక్టు కు శ్రీకారం

### - విఎమ్ఆర్‌డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు




విశాఖపట్నం : స్మార్ట్‌సిటీ పనుల్లో భాగంగా జివిఎంసి కొనసాగుతున్న ల్యాండ్స్కేప్ మేనేజిమెంట్ సుస్థిరతలో మంచి భవిష్యత్తు అందించేందుకు ఎస్ అండ్ టి అసోసియేట్స్ కృషి చేస్తోందని విఎమ్ఆర్‌డిఏ ఛైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్ అండ్ టి అసోసియేట్ ప్రతినిధి డిఎస్ఆర్ సుజన ఆధ్వర్యంలో ఆర్.కె బీచ్ రోడ్డు సెంట్రల్ మీడియంలోనే మొక్కల ఏర్పాటు కోసం శాస్రీయ నిర్వహణపై అవగాహన కల్పించే కార్యక్రమంలో ద్రోణంరాజు శ్రీనివాస్ , జివియంసి కమిషనర్ డా.జి.సృజన పాల్గొన్నారు. జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన మాట్లాడుతూ భారతదేశంలో మొదటి సారి ఈ రకమైన ప్రాజెక్టు చేపడతున్నామని మరియు ప్రాజెక్టు యొక్క సానుకూల ఫలితం ద్వారా తీర మరియు పారిశ్రామిక కారిడార్లలో ప్రస్తుత ల్యాండ్స్కేప్ పద్ధతుల్లో క్రమంగా మార్పును తెస్తుంది పేర్కొన్నారు. ఎస్ అండ్ టి టెక్నికల్ డైరెక్టర్ డిఎస్ఆర్ సుజన, కెఆర్ఎన్ఎస్ తేజ మాట్లాడుతూ వాతావరణ మార్పు, కాలుష్యం, ఇతర సహజ మరియు కృత్రిమ ఒత్తిళ్లకు లోబడిన ప్రకృతి దృశ్య ప్రాంతాలకు ప్రాక్టికల్ పరిష్కారం అందించే లక్ష్యంతో సివిల్ ఇంజనీరింగ్ మరియు బయోటెక్నాలజీ అనుసంధించి శాస్త్రీయ విధానం ద్వారా వారు ఒక పరిష్కారంతో ముందుకు వచ్చామన్నారు.

ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీరు కె.రాజారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మెహర్‌బాబా, అసిస్టెంట్ డైరక్టరు (హార్టికల్చర్) ఎం.దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో ఐఇటిఇ సాంకేతిక ఉత్సవం



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు సభ్యులుగా గల ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఐఇటిఇ) వృత్తి నిపుణుల విభాగంలో శుక్రవారం ''ఐస్పెర్ఆర్-2020'' పేరిట సాంకేతిక ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. దాదాపు 500 మంది విద్యార్థులు హాజరైన ఈ ఉత్సవాలను బాబా అణుశక్తి పరిశోధనా కేంద్రం (బార్క్) విశాఖ శాస్త్రవేత్త వెంకటరత్నం ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ ఇంజనీర్లు కొత్త అవకాశాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. యువ సాంకేతిక నిపుణుడు ఫరాద్ యాసిద్‌వల్లా తన పరిశోధనా విజయాలను వివరించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇసిఇ విభాగం అదిపతి ప్రొఫెసర్ పి.వి.వై జయశ్రీ, ఫ్యాకల్టీ సలహదారు కె.కరుణకుమారి తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సాకేతిక యువజనోత్సవంలో భాగంగా వెబ్ డవలప్‌మెంట్, మెషిన్ లెర్నింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్ పై ప్రత్యేక వర్క్‌షాప్‌లను నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ ఉత్సవాలకు హజరయ్యారు.

## చంద్రబాబు హయాంలోనే విశాఖ అభివృద్ధి : బండారు



విశాఖపట్నం : టీడీపీ అధినేత చంద్రబాబు హయాంలోనే విశాఖ అభివృద్ధి చెందిందని మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ తెలిపారు. విశాఖకు ఏం చేశారో మంత్రులు, వైసీపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏదో గాల్లో వైసీపీ గెలిచిందని ఎద్దేవాచేశారు. భూకబ్జాలు బయ టపడతాయనే చంద్రబాబును అడ్డుకున్నారని, ఉత్తరాంధ్ర సంస్కృతిని సీఎం జగన్ నాశనం చేస్తున్నారని సత్యనారాయణ మండిపడ్డారు.

## విశాఖ ఘటనపై హైకోర్ట్ సీరియస్!

అమరావతి : విశాఖ ఎయిర్‌పోర్టులో పోలీసుల తీరుపై హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను హైకోర్టులో విచారించిన అనంతరం వచ్చే నెల 2వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. అధికారపక్షానికి ఒక రూల్.. ప్రతిపక్షానికి మరో రూల్ ఉంటుందా?.. చట్టం ముందు అందరూ సమానమే కదా..? అని హైకోర్టు ప్రశ్నించింది. షరతులతో కూడిన అనుమతి ఇచ్చిన తర్వాత 151 కింద నోటీసులు ఎందుకు ఇచ్చారని హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు సీరియస్!

ముందస్తు అరెస్ట్ చేయాల్సింది రాళ్లు, కోడిగుడ్లు వేయడానికి వచ్చిన వాళ్లని కదా?. ఆందోళనకారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?. ఎయిర్‌పోర్టుకు రాకుండా వాళ్లని ఎందుకు నిలువరించలేకపోయారు..? అని హైకోర్టు ఒకింత సీరియస్ అయ్యింది. వచ్చే నెల 2న కౌంటర్ దాఖలు చేయాలని డీజీపీ, విశాఖ సీపీని హైకోర్టు ఆదేశించింది. అదే రోజే విచారణ చేస్తామని హైకోర్టు తెలిపింది.

### విశ్రాంత ఆచార్యుల

## ఆత్మీయ సమ్మేళనం

ఆంధ్రవిశ్వకళాపరిషత్ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పదవీవిరమణ చేసిన ఆచార్యులకు రివైజ్‌డ్ పెన్షన్ స్కేల్స్‌ను అమలు చేయడం జరిగింది. దీనిని పురస్కరించుకుని ఏయూ విశ్రాంత ఆచార్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశ్రాంత ఆచార్యులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో జరిగిన కార్యక్రమంలో వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి పరిశోధనల్లో సైతం విశ్రాంత ఆచార్యుల సలహాలు, సూచనలు తీసుకుంటూ ముందుకు సాగుతామన్నారు. వీరి మేధస్సును వర్సిటీకి ఉపయుక్తంగా నిలుపుతామన్నారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, పూర్వ ఆచార్యులు, పూర్వ ఉపకులపతులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో సైన్స్‌ఎక్స్‌పో-2020

విశాఖ సిటీ : శ్రీ చైతన్య స్కూల్, రామ్ నగర్ బ్రాంచ్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జరిగిన సైన్స్ ఎక్స్ పో-2020 కార్యక్రమంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం రసాయన శాస్త్ర ఆచార్యులు డా క్రిష్టోఫర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శనలో 22, 3డి నమూనాలు, విద్యుశక్తి ఆదా, జల విద్యుత్ విశ్లేషణ, మానవ అవయవాలు పనిచేసే విధానం, భూకంప లేఖిని, వాటర్ మేనేజ్ మెంట్, ట్రాఫిక్ జామ్, మెడికల్ బ్లాక్, వేస్ట్ మెటీరియల్‌తో చేసిన ఉత్పత్తులు, సౌరశక్తితో పనిచేసే యంత్రాలు, పర్యావరణ రక్షణా పద్ధతులు, బ్యాలన్స్' డైట్ మొదలగు ప్రొజెక్టులను తయారుచేసిన విధానము, పిల్లల తెలివితేటలు, సైంటిఫిక్ జ్ఞానము మరియు సమయస్పూర్తి పలువురిని అబ్బురపరచాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్ర విశ్వ విద్యాలయం రసాయన శాస్త్ర ఆచార్యులు డా. క్రిష్టోఫర్ ఇటువంటి ప్రదర్శనలతో విద్యార్థులు ఆలోచనా శక్తిని మరింత పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. భానుగణేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రతీ ఒక్కరూ సి.వి.రామన్, అబ్దుల్ కలామ్‌లను ప్రేరణగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రంలో పాల్గొన్న విద్యార్థులను శ్రీచైతన్య ఉత్తరాంధ్రా ఎ.జి.ఎమ్ ఎమ్.వి.సురేష్ అభినందించారు. ఈ ప్రదర్శనకు వందలాది మంది తల్లిదండ్రులు విచ్చేసి తమ పిల్లల యొక్క నైపుణ్యాన్ని చూసి సంతోషం వ్యక్తం చేసారు.

## సమత కళాశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు



విశాఖపట్నం: సమత కళాశాలలో జాతీయ సైన్స్ డే పురస్కరించుకుని కళాశాలలో మూడు రోజులపాటు సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటిరోజు వాతావరణము మరియు వాతావరణ పరిస్థితులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెటీరియరాలజీ మరియు ఓషియనోగ్రఫీ హెచ్ఓడి మరియు ఉమెన్ సైంటిస్ట్ ప్రొఫెసర్ పి. సునీత విచ్చేశారు. ప్రొఫెసర్ పి. సునీత మాట్లాడుతూ సి.వి.రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతిక శాస్త్ర పరిశోధకుడు చంద్రశేఖర్ వెంకటరామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటాం. ఈయన విశాఖ పట్నంలో ప్రాథమిక విద్యను కొనసాగించడం ఎంతో గర్వించదగ్గ విషయం. ఆకాశం నీలి రంగులో ఉండటానికి కారణాలు కనుగొన్నది కూడా రామన్ అని తెలియజేశారు. ప్రస్తుతం వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నా యని వాతావరణ పరిస్థితికి ఎవరు బాధ్యులు అనే విషయం గురించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ .ఎస్ .విజయ రవీంద్ర మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితి చాలా ఆందోళనగా ఉందని దీనికి ప్లాస్టిక్ వినియోగం ఒక కారణమని అందుకే ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. తరువాత కళాశాల డైరెక్టర్ డాక్టర్. జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ వాతావరణాన్ని కాపాడటానికి ప్రతి విద్యార్థి చెట్లు నాటాలని సూచించారు . రెండవ రోజు కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు డ్రాయింగ్, ఎలక్యూషన్, వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించారు.చివరిరోజు విద్యార్థి చే సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకి బి. ఎస్. సి , హెచ్. ఓ .డి , పి.అరుణ, ఎం.శిరీష, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గీతంలో సర్ సి.వి.రామన్ జయంతి



సాగర్‌నగర్ : సుప్రసిద్ధ భారతీయ శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ జయింతి సందర్భంగా శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఆవరణలోని సి.వి.రామన్ విగ్రహం వద్ద వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, గీతం ప్రొ-వైస్ ఛాన్స్‌లర్ ప్రొషెసర్ ఎన్.శివప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు, ప్రొఫెసర్ సి.ధర్మరాజు, గీతం పాలక మండలి సభ్యుడు ప్రొఫెసర్ గంటా సుబ్బారావు, ఎయు ప్రొఫెసర్ పి.వాణి, అంకోసిక్ బయో ప్రైవేటు లిమిటెడ్ సంస్థ సిఇఓ డాక్టర్ పి.రమేష్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డైరక్టర్ ప్రొఫెసర్ వి.కామేశ్వరావు తదితరులు పాల్గోని నివాళులర్పించారు.

### ఉత్తరాంధ్రవాసులెవ్వరూ

## చంద్రబాబుని హర్షించరు

### ఎమ్మెల్సీ దాడి వీరభద్రరావు



మద్దిలపాలెం: అమ్మ కంటే అమరావతి గొప్ప అనే చంద్రబాబు మాట ఉత్తరాంధ్ర ప్రజలు హర్షించగలరా? అని దాడి వీరభద్రరావు ప్రశ్నించారు. 2017 జనవరి 26న కొవ్వొత్తుల ర్యాలీలో ఆనాటి ప్రతిపక్షనేత జగన్మోహన్ రెడ్డికి అడ్డుకోవడం జరగలేదని చంద్రబాబు చెప్పగలరా? అని దాడి ప్రశ్నించారు. పోలీసులు అనుమతి ఇచ్చినంత మాత్రాన ప్రజలు అనుమతి అవసరం లేదా? అని ప్రశ్నించారు. ఒక వ్యక్తి కోసం పోలీసులు లాఠీ చేయాల్సిన అవసరం ఉందా' అని వీరభద్ర రావు ప్రశ్నించారు. ఢిల్లీలో 30 మంది చనిపోతే జాతీయ నాయకుడు అని చెప్పుకునే చంద్రబాబు వాటిపైన స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ముద్రగడ పద్మనాభం తునిలో సభ పెడితే అప్పుడు కూడా పులివెందుల నాయకులే హింసకు పాల్పడినట్లు చెప్పిన ఆనాటి ముఖ్యమంత్రి ఎంతమంది పులివెందుల నాయకులను శిక్షించాడు? అని ఆయన అడిగారు. ప్రజలను రెచ్చగొట్టే విధంగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు మంచినీళ్ల ప్యాకెట్లు, గుడ్లు, చెప్పులు విసిరారని చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మరి 1994లో నందమూరి తారక రామారావు మీద చెప్పులు విసరడం నిజం కాదా? అని ప్రశ్నించారు. ఆనాడు ఎన్టీ రామారావు చెయ్యి అడ్డుపెట్టు కున్న సంఘటనలు గుర్తులేవా చంద్రబాబూ అని ప్రశ్నించారు. ఆనాడు నందమూరి తారక రామారావుని అవమానించిన సంఘటనలు ప్రజలు మరిచిపోతారు అనుకుంటే అవివేకమని అన్నారు. నందమూరి తారక రామారావుని ఎమ్మెల్యేలు అవమాన పరుస్తూ ఉంటే రాక్షసానందం పొందిన వ్యక్తి చంద్రబాబు కాదా అని చెప్పగలరా అని దాడి వీరభద్రరావు చంద్రబాబును ప్రశ్నించారు. విశాఖపట్నం ఎయిర్ పోర్టులో చంద్రబాబు వ్యవహరించిన తీరు చాలా హాస్యాస్పదంగా ఉందని వీరభద్ర రావు పేర్కొన్నారు.

## అభివృద్ధి పథకాల నిధులు సకాలంలో ఖర్చు చేయాలి

### డి డిసీఎం సి (దిష) ఛైర్మన్ గొట్టేటి మాధవి






విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కొరకు వివిధ పథకాల కింద విడుదల చేస్తున్న నిధులను సకాలంలో ఖర్చు చేయాలని జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ సంఘం ఛైర్మన్, అరకు పార్లమెంటు సభ్యురాలు గొట్టేటి మాధవి అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సంఘ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలలో రోడ్ల కంటే ముందుగా కాలువలు నిర్మించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి నిధులను సమర్థవంతంగా ఖర్చు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యం విద్య రోడ్లు వ్యవసాయం ఉపాధి శిక్షణ, ఉపాధి హామీ తాగునీరు మొదలైన రంగాలలో అనేక పథకాల కింద నిధులు విడుదల చేస్తారని, జిల్లాకు అవసరమైన రంగాలలో ఉపయోగపడే విధంగా ఆయా పథకాలకు సంబంధించిన నిధులను ఖర్చు చేస్తూ అదనపు నిధులను తెచ్చుకోవాల్సి ఉంటుంది అన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతం బాగా వెనుకబడి ఉందని అందుబాటులో ఉన్న కేంద్ర నిధులతో అనేక పథకాలను చేపట్ట వచ్చునని తెలిపారు.అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి. సత్యవతి మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలును నిర్వహించుకోవాలి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మలేరియా మూలకంగా స్త్రీలలో రక్తహీనత ఎక్కువగా ఉంటున్నదని, మాతాశిశు మరణాల కు ముఖ్య కారణం అదేనని చెప్పారు. మలేరియా కారక దోమల నిర్మూలన పెద్దఎత్తున చేపట్టాల్సిన అవసరాన్ని ఆమె పి ఓ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి ప్రకటించిన పాడేరు వైద్య విశ్వవిద్యాలయం వలన ఏజెన్సీ ప్రాంతానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ ప్రాంతంలో పరిశోధన విభాగాలు ఏర్పడతాయని వారి సూచనల మేరకు ఆరోగ్య ప్రణాళికను సిద్ధం చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టరు వి వినయ్ చంద్ ప్రారంభోపన్యాసం చేస్తూ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ సంఘ సమావేశం ప్రతి మూడు నెలలకు ఒకసారి జరుగుతుందని, జిల్లా కమిటీకి ఛైర్మన్ గా అరకు ఎంపీ జి.మాధవి నియమింపబడ్డారు అని తెలిపారు.రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రంగాలలో పథకాల ద్వారా అభివృద్ధి సంక్షేమానికి నిధులు విడుదల చేస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా జోడించి ప్రణాళిక ప్రకారం వివిధ శాఖల ద్వారా విద్య వైద్యం రోడ్లు తాగునీరు ఉపాధి రంగాలలో ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి ఉపాధి హామీ పథకంలో జిల్లా వరుసగా రెండవ సంవత్సరం ఉత్తమ ఫలితాలను సాధించిందని తెలిపారు.అనంతరం ఉపాధి హామీ కార్యక్రమం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు పంచాయతీరాజ్ ద్వారా చేపట్టిన నిర్మాణాలు రోడ్ల మరమ్మతులు జిల్లాలోని ఆసుపత్రుల అభివృద్ధి వాటి ద్వారా అందుతున్న సేవలు, తాగునీటి పథకాలు విద్య గిరిజనాభివృద్ధి మొదలైన రంగాలలో విడుదలయిన నిధులు చేసిన నిధులపై క్షుణ్ణంగా సమీక్షించారు. పాడేరు శాసన సభ్యురాలు కే భాగ్యలక్ష్మి ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చి వివరణ కోరారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి డీకే బాలాజీ ఏజెన్సీ ప్రాంతంలో అమలు అవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.అనంతరం వివిధ శాఖల అధికారులు వారి శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న పథకాల వివరాలను కేంద్రం నుండి విడుదలైన నిధులు ఖర్చు లను తెలియజేశారు.

ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ జి సృజన, జడ్పీ సీఈఓ నాగార్జునసాగర్, డి ఆర్ డి ఎ పథక సంచాలకులు వి విశ్వేశ్వరరావు, డ్వామా పిడి సందీప్, జిల్లా పరిషత్ ఎస్ ఈ సుధాకర్ రెడ్డి, డాక్టర్ సనపల తిరుపతి రావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### సైన్స్‌తో అభివృద్ధి

శాస్త్రీయ పద్ధతుల్లో సైన్స్ బోధించబడి ప్రచారం జరిగితే ప్రయోజనం ఉంటుంది. సైన్స్ కేవలం పాఠశాలలకు, కళాశాలలకు పరిమితం కాకుండా జన సామాన్యంలోకి వెళ్లాల్సి ఉన్నది. నిజానికి సైన్స్ కాంగ్రెస్ వంటి సమ్మేళనాలు శాస్త్రవేత్తల కలయికకు వారు పరస్పరం స్ఫూర్తి పొందడానికి ఉపయోగపడుతాయి. అది ఫిబ్రవరి 28వ తేదీ. 1928 సంవత్సరం. నలభై ఏళ్ల యువకుడి ఆవిష్కరణ ఒకటి ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. అది కీలకమైన ఆవిష్కరణ. కాబట్టి ఆ వైజ్ఞానిక ఫలితం వెలుగుచూసిన రెండేళ్లకే నోబెల్ బహుమతి వరించింది. బ్రిటిష్ దాస్యపాలనలో మగ్గే దేశం నుంచి అకౌంటెంట్ జనరల్ ఆఫీసులో పనిచేసే యవకుడు, తన ఆఫీసు పని తర్వాత, మహేంద్రలాల్ సర్కార్ ప్రారంభించిన ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టీవేషన్ ఆఫ్ సైన్స్ (IACS)లో పరిశోధన చేయడం ఏమిటి? కలకత్తాలో పనిచేసే ఈ తమిళ యువకుడు నోబెల్ బహుమతి పొందడం ఏమిటి? ఈ విషయాలు ఆలోచిస్తే ఎంతో ఆశ్చర్యంగా ఉంటుంది. ఆ యువకుడు సి.వి. రామన్. ఆయనను కలువడానికి జవహర్‌లాల్ నెహ్రూ వంటి వారు వేచి ఉండేవారు. 1925-35 మధ్యకాలం భారతదేశ సైన్స్ రంగానికి-మరీ ముఖ్యంగా భౌతికశాస్త్ర పరిశోధనలకు స్వర్ణయుగం.ఈ దశలోనే సి.వి.రామన్, ఎస్.ఎన్.బోస్, మేఘనాథ్ సాహా, సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్ వంటివారు గొప్ప ఫలితాలను ఆవిష్కరించారు. పిమ్మట మనకు ఎన్నో విశ్వవిద్యాలయాలు, ఐఐటీలు, జాతీయస్థాయి ప్రయోగశాలలు వచ్చాయి. అంతరిక్షం, అణుకేంద్రక విజ్ఞానం వంటి రంగాల్లో ఎంతో పురోగతి సాధించాం. కానీ మన శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతులు రాలే దు. నోబెల్ బహుమతులు పొందిన మన శాస్త్రవేత్త లు మన పౌరులు కారు. ఈ ఆలోచన నాలుగు దశాబ్దాల నుంచి చర్చకు వస్తున్నది. సి.వి.రామన్ శత జయంతి సంవత్సరానికి (1988) సమాయత్త మవుతున్నప్పుడు రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరించిన ఫిబ్రవరి 28వ తేదీని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం మొదలైంది. 1986 నుంచి ప్రారంభించినా 1988 నుంచి పెద్ద ఎత్తున జరుపుకుంటున్నాం. సందర్భానికి తగిన ఇతివృత్తాన్ని తీసుకొని ఈ జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. ఆ రోజున ప్రయోగశాలలు చేతులు చాచి రమ్మంటాయి. తమ పరిశోధనలను పరిశీలించమంటా యి. సైన్స్ అనేది పిల్లలకు, పరీక్షలకూ సంబంధించిన విషయం మాత్రమే కాదు. సైన్స్, టెక్నాలజీతో మన పంటలు, ఆరోగ్యం, ఆటవిడుపు, ఆయుర్దాయం మెరుగయ్యాయి. అలాగే మూఢనమ్మకాలు తగ్గాలి. కాలుష్యం తగ్గాలి. కానీ ఇవి జరుగకపోవడం విషాదం. మన విద్యాలయాల్లో సైన్స్ బోధన చాలా రకాలుగా మెరుగుపడాల్సిన అవసరం ఉన్నది. మౌలిక సూత్రాలు పూర్తిగా అర్థం చేసుకోకుండా వాటి అనువర్తనాలు అందుకోవడం సాధ్యం కాదు. అందుకనే కొన్ని దేశాలు రాణించినంతగా మనం రాణించలేకపోతున్నాం. అదేవిధంగా బట్టీ పట్టడం ఆధారంగానే చదువులు సాగుతుండటం విషాదం. అలాకాకుండా ఆడుతూ పాడుతూ సైన్స్‌ను నేర్చుకుంటే చాలా ప్రయోజనం ఉంటుంది. నిజానికి సైన్స్ సెంటర్లలో ఇటువంటి ప్రయోగాలు జరుగుతున్నాయి. అయితే మన దేశ జనాభాకు తగినరీతిలో ఇవి అందుబాటులో లేకపోవ డం ఒక లోపంగా చెప్పుకోవచ్చు. మరోవైపు కేవలం ఉపాధి దృష్టితో కం ప్యూటర్ ఆధారిత ఉద్యోగాల వైపు మొగ్గి గట్టి పరిశోధనలు లేకపోవడం ఇంకా పెద్ద అనర్థదాయకం. ఈ పద్ధతులన్నీ పెద్ద ఎత్తున మారితేనే ఆ స్థాయిలో మన సైన్స్ విద్యా ప్రణాళిక, బోధనా పద్ధతులు, ప్రయోగశాలలు మారుతాయి. సైన్స్ సూత్రాలు, నియమాలు పూర్తిగా ఆకళింపు కావాలంటే అవి ఆవిష్కరించబడిన తీరు, ఆవిష్కరించిన వ్యక్తి జీవిత నేపథ్యం బోధపడాలి. ఓడమీద ప్రయాణం చేస్తూ ఆకాశంలోని నీలపు రంగును, సముద్రంలోని నీలపు రంగును విశ్లేషించిన వారు సీవీ రామన్. సీవీ రామన్ పలు అంశాలను లోతుగా పరిశీలించేవారు, అధ్యయనం చేసేవారు. ఆయన వైజ్ఞానిక పరిశోధనలకు మాత్రమే పరిమితం కాలేదు. సంగీతంలో మంచి పరిచయం ఉంది. ఇంకా మంచి చిత్రకారుడు కూడా! కొన్ని ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ప్రవేశం పొందడమే లక్ష్యంగా కష్టపడేవారు, మార్కుల కోసం బట్టీలు పట్టేవారు వ్యక్తిత్వ సమ గ్ర వికాసం ముఖ్యమని గ్రహించాలి. శాస్త్రీయ పద్ధతుల్లో సైన్స్ బోధించబడి ప్రచారం జరిగితే ప్రయోజనం ఉంటుంది. సైన్స్ కేవలం పాఠశాలలకు, కళాశాలలకు పరిమితం కాకుండా జన సామాన్యంలోకి వెళ్లాల్సి ఉన్నది. నిజానికి సైన్స్ కాంగ్రెస్ వంటి సమ్మేళనాలు శాస్త్రవేత్తల కలయికకు వారు పరస్పరం స్ఫూర్తి పొందడానికి ఉపయోగపడుతాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏటా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ జరిగిన పద్ధతిలో సైన్స్ ఎగ్జిబిషన్ కూడా పెద్ద ఎత్తు న జరిగితే దానికి ప్రజలు విరివిగా వస్తే ఎంతో బాగుంటుంది.

## శ్రీచైతన్యలో అలరించిన జాతీయ సైన్స్ దినోత్సవం



నర్సీపట్నం : నర్సీపట్నం శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు అంబరాన్ని తాకాయి. సర్ సివి.రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుతారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన నర్సీపట్నం మండల విద్యాశాఖాధికారి జి.సాయిశైలజ జ్యోతి ప్రజ్వలన చేసి సివి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సభలో ఆమె మాట్లాడుతూ భారతీయ శాస్త్రజ్ఞుల గొప్పదనాన్ని కొనియాడారు.

అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి కాంతి పాఠ్యాంశానికి సంబంధించిన రామన్ ఫలితం వివరించారు. విద్యార్థులచే ఏర్పరిచిన సైన్స్ ఎక్స్‌పోను ముఖ్య అతిధి ప్రారంభించి స్టాల్స్‌ను సందర్శించారు.

విద్యార్థులు తయారు చేసిన శాస్త్రీయ వ్యవసాయ, పేదవాని ఫ్రిజ్, పర్యావరణ కాలుష్య నిర్మూలన, ఓజోన్ ఫలితం, వివిధ జ్యామితీయ ఆకృతులు మొదలగు 150 ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన డంబుల్స్ డ్రిల్, పిరమిడ్లు చూపరులను ఆకట్టుకొన్నాయి.

## విద్యార్థులు సైన్స్ రంగంలో ప్రగతి సాధించాలి

### వైకాపా రాష్ట్ర నాయకుడు సనపల బంగారురాజు





మాధవధార : వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారతను శక్తివంతంలా నోబెల్ బహుమతి గ్రహీత సివి. రామన్ చూపించారని ప్రముఖ అధ్యాత్మిక వేత్త, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ననవల బంగారురాజు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం నందర్భంగా మాధవధారలోని మురళీ మాధవ విద్యాలయంలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ బహుమతి పొందిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. అధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో వెల్లండించిన వ్యక్తుల్లోని రామన్ ఒకరని అన్నారు. ఈ నందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి అర్బన్ కార్యదర్శి ననపల పాండురంగారావు, మురళీ మాధవ విద్యాలయం ప్రిన్సిపల్ ననపల మురళీధర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల శిక్షణ కార్యక్రమం ముగింపు

భీమునిపట్నం: భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఆంగ్ల శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా యు ఎన్ ఐ సి ఈ ఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ కె. చిట్టి బాబు విశాఖపట్టణం ప్రాంతీయ విద్యా సంచాలకులు కే నాగేశ్వరరావు లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షను పాఠశాలలో ఈ విధంగా ఉపయోగించాలో ఈ విద్యా సంవత్సరం ముగిసేలోపు ఈ శిక్షణ ఫలితాలను విద్యార్థుల ద్వారా సమాజానికి చేరా లని కోరారు. పట్టుదల నిరంతర శ్రమ ఉన్నప్పుడు ఆంగ్లం నేర్చుకోవడం ఆంగ్లం నేర్పడం కష్టం కాదని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు భరోసా ఇవ్వాల్సిన తరుణం ఏర్పడిందని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక డైట్ ఆంగ్ల అధ్యాపకుడు జి జి ఎస్ నాగేశ్వరరావు, ఎం ఈ ఓ కె బాలమణి గోవా హై స్కూల్ హెచ్ఎం జీ ఎస్ సూర్యనారాయణ, డి ఆర్ పి లు గరికిన. పరదేశి, కె. సత్యం, ఎం. రమాదేవి, పి సంతోష్ కుమార్, ఆర్ అప్పారావు పాల్గొన్నారు.

## పరవాడలో ఘనంగా టైలర్స్ డే



పరవాడ : పరవాడ నవయుగ టైలర్స్ ఆధ్వర్యంలో టైలర్ డే శుక్రవారము ఘనంగాజరిగింది.సందర్భంగా పరవాడ గ్రామం లో టైలర్స్ అందరూ కలిసి టైలర్స్ డే జరుపుకున్నారు. సీనియర్ టైలర్ ఎస్.కె.కాసింకి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వానపల్లి సూరిబాబు, పర వాడ లోవరాజు (అధ్యక్షులు) వానపల్లి అప్పలరాజు హాజరైన్నారు.అనంతరము అతిథిలు మాట్లాడుతూ అందరూ ఒకే ఐక్యత ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రావు,ఎస్. కే. భాష, శ్రీనివాసరావు,పెదపాటి శ్రీనివాసరావు మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో జీఎస్టీ ఫిర్యాదుల పరిష్కార కమిటీ ఏర్పాటు

విశాఖపట్నం : కేంద్ర, రాష్ట్ర జీఎస్టీ డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ట్రేడ్ అసోసియేషన్ల ప్రతినిధులు, టాక్స్ ప్రొఫెషనల్స్, జీఎస్టీఎన్‌లతో కూడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫిర్యాదుల పరిష్కార కమిటీ తే.31-1-2020 ది. న ఏర్పాటు చేయబడినది.

18.12.2019 న జరిగిన 38 వ సమావేశంలో జిఎస్‌టి కౌన్సిల్ నిర్దిష్ట / సాధారణ స్వభావం గల జిఎస్‌టి సంబంధిత సమస్యలపై పన్ను చెల్లింపుదారుల సమయస్యలను పరిష్కరించడానికి జోనల్/ రాష్ట్ర స్థాయిలో గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీ యొక్క ఏర్పాటును ఆమోదించింది. రెండు సంవత్సరాల పదవీకాలం ఉన్న ఈ కమిటీ క్రింది విషయములను పరిగణిస్తుంది: (అ) పన్ను చెల్లింపుదారులు ఎదుర్కొంటున్న సమస్యల (నిర్దిష్ట మరియు సాధారణ స్వభావం కలిగిన జిఎస్‌టికి సంబంధించిన విధానపరమైన ఇబ్బందులు మరియు ఐ.టి. సంబంధిత సమస్యలు) పరీక్ష మరియు పరిష్కారము; (అఅ) చట్టం/ నియమాలు/ నోటిఫికేషన్/ ఫారం/ సర్క్యులర్/ ఇన్స్ట్రక్షన్ మొదలైన వాటిలో మార్పు అవసరమయ్యే ఏదైనా సమస్యను జిఎస్టి కౌన్సిల్ సెక్రటేరియట్ మరియు సిబిఐసి యొక్క సంబంధిత పాలసీ విభాగమునకు సూచించడం; (అఅఅ) జిఎస్‌టి పోర్టల్‌కు సంబంధించిన ఐ.టి. సంబంధిత సమస్యకు సంబంధించిన ఏదైనా విషయాన్ని, జిఎస్‌టిఎన్‌కు సూచించడం.సెంట్రల్ టాక్స్ చీఫ్ కమిషనర్ మరియు స్టేట్ టాక్స్ చీఫ్ కమిషనర్ ల సహ-అధ్యక్షతన ఉన్న ఈ గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీ (జీఎస్టీ ఫిర్యాదుల పరిష్కార కమిటీ) మూడు నెలల్లో ఒకసారి సమావేశమై, కమిటీ ముందు ఉంచబడిన విషయాలను చర్చించనుంది. జిఎస్‌టిఎన్ ప్రతినిధులతో పాటు, సిఐఐ, ఎఫ్‌పిసిసిఐ, ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా వ్యాపార్ మండల్, ఎఫ్ఐఒఓ, ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చిన్న, మధ్య తరగతి పరిశ్రమల సఙఘాలు, ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఎపిఎస్ఎ, బిఎఐ, ఖీమీజు, ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా, ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా టాక్స్ లా ప్రొఫెషనల్స్ ల ప్రతినిధులు కూడా ఈ కమిటీ సభ్యులుగా ఉంటారు. విధానపరమైన, సాంకేతిక పరమైన (ఐటి సంబంధిత) సమస్యలపైన మరియు జీఎస్టీ సంబంధిత విషయాలపై పన్ను చెల్లింపుదారుల సమస్యలను పరిష్క రించడం కమిటీ లక్ష్యం. ట్రేడ్ ఇండస్ట్రీ సభ్యులు మరియు జీఎస్టీ అమలులో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాణిజ్యవర్గాల వారందరూ తమ ఫిర్యాదులను తమ ట్రేడ్ అసోసియేషన్స్ / టాక్స్ ప్రొఫెషనల్ బాడీల ద్వారా పంపవచ్చు లేదా ఈ క్రింది అధికారులకు నేరుగా ఇ-మెయిల్ చేయవచ్చు:

## పాడిరైతుల పాలు ధరను పెంచిన హెరిటేజ్ డెయిరీ

### డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం : హెరిటేజ్ డెయిరీ కి పాలుపోసే పాడిరైతుల పాలు ధరను యాజమాన్యం పెంచినట్లు డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు శుక్రవారం తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల ఆర్థికాభివృద్దే ద్యేయంగా హెరిటేజ్ డెయిరీ యాజమాన్యం పనిచేస్తుందన్నారు. అలాగే పశు దాణా ధరలను తగ్గించందన్నారు.

## ఎస్బిఐ ఆల్ ఇండియా ఇంటర్ సర్కిల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఫైనల్స్




విశాఖపట్నం : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 24.02.2020 నుండి 28.02.2020 వరకు విశాఖపట్నంలో ఆల్ ఇండియా ఇంటర్ సర్కిల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తోంది.శుక్రవారం ఈ మెగా టోర్నమెంట్‌కు తుది ఘట్టం. టీం కేరళ సర్కిల్ మరియు టీం హైదరాబాద్ సర్కిల్ ఈ ట్రోఫీని కైవసం చేసుకోవడానికి సమరోత్సాహంతో పోరాటంలోకి దిగాయి. రెండు జట్లలో అంతర్జాతీయ ఆటగాళ్ళు ఉన్నారు. కేరళ సర్కిల్ నుండి మిస్టర్ వి పి షాజీ, మిస్టర్ ఆర్ ఆనంద కుమార్ మరియు హైదరాబాద్ సర్కిల్ జట్టు నుండి మిస్టర్ మొహమ్మద్ క్వాజర్ బరిలోకి ది గా రు. రైల్వే మైదానంలో మధ్యాహ్నం 3.00 గంటలకు మ్యాచ్ ప్రారంభమైంది. మ్యాచ్ ఉత్సాహంగా ప్రారంభమైంది. ట్రోఫీని గెలుచు కోడానికి ఇరు జట్లు పోటాపోటీగా ఆడాయి.అంతిమంగా కేరళ సర్కిల్ హైదరాబాద్ సర్కిల్ పై 3-0 తో గోల్స్ చేసి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఇందులో మార్టిన్ జాన్ 1 గోల్, ఉస్మాన్ 2 గోల్స్ చేశారు. మ్యాచ్ అనంతరం జరిగిన బహుమతి ప్రదాన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అమరావతి సర్కిల్ సీ జీ ఎం శ్రీ మణి పల్వేసన్ మ్యాచ్ విన్నర్ అయిన కేరళ సర్కిల్ కి ట్రోఫీని బహూకరించారు. అలాగే రన్నర్ అప్ ట్రోఫీని హైదరాబాద్ సర్కిల్‌కు ఇవ్వడం జరిగింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ కేరళ సర్కిల్ కి చెందిన శ్రీ జిజో జోసెఫ్ కు, మ్యాన్ ఆఫ్ ద టోర్నమెంట్ అబ్రహంకు ప్రదానం చేయడం జరిగింది.

## విద్యాధరి స్కూలులో సైన్స్‌డే ఎగ్జిబిషన్



అనకాపల్లి .... పట్టణంలో విద్యాధరి పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పట్టణ ఎస్ఐ చక్రధర్ రిటైర్డ్ ఎస్ ఐ గోపాలరావు, నిర్మల దంపతులు హాజరయ్యారు. ఈ మేరకు విద్యార్థులు పలు ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. ఈ ప్రాజెక్టులను పాఠశాల ఉపాధ్యాయ బృందం తో పాటు ఎస్సై చక్రధర్ విద్యార్థుల తల్లిదండ్రులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై చక్రధర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు క ృషి చేయాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల మేధస్సును పదును పెట్టవచ్చు అన్నారు. రిటైర్డ్ ఎస్ఐ గోపాలరావు మాట్లాడుతూ విద్యార్దులు తయారు చేసిన ప్రాజెక్టు హైడ్రాలిక్ మిషన్‌తో పొల్యూషన్ అరికట్టవచ్చునన్నారు. ఇలాంటి మిషన్స్ ఎంతైనా అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వై శివరామకృష్ణ ,ప్రిన్సిపాల్ మాలతి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పదవులు కాదు సేవా చేయడమే ద్యేయం



అనకాపల్లి... తాను ఎప్పటికీ పవన్ కళ్యాణ్ అభిమాని గా ఉంటా న ని జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతా రాం స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ తనకు పార్టీలు గానీ, పదవులు గానీ ముక్యం కాదని ఎక్కడ ఉన్నా సేవల ద్వారా ప్రజలకు మంచి చేయడమే తన లక్ష్యమని సీతారాం అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు మాత్రమే తాను చేస్తానని అన్నారు. ప్రజా సమస్యలపై పార్టీ ల కు అతీతంగా పోరాటాలు చేశామని, అలాగే చేస్తామని దీని కోసం ఎటువంటి పార్టీ జెండాలు అవసరం లేదని అన్నారు. పవన్ కళ్యాణ రాజకీయాల్లో ఒక శక్తి గా మారాలని ఆకాంక్షించారు. విశాఖ లో చంద్ర బాబు యాత్ర ను అడ్డుకోవడం దురద ృష్టం అన్నారు. ఆనాడు జగన్ ను అడ్డుకున్నారు అని నేడు ప్రతిపక్ష నాయకుడు పై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం తగదన్నారు. స్థానికంగా ఉద్యమం లేకపోవడంతో పులివెందుల నుండి జనాలు రప్పించి అందోళన చేపట్టి ఉండొచ్చని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రశాంత వాతావరణం ఉన్న విశాఖ నగరాన్ని రణ నగరం గా మార్చవద్దని ముఖ్యమంత్రిని కోరారు.

**CHANGE OF NAME**

I, VEMURI PULLAIAH (Old Name) S/o VEMURY SATYANARAYANA, Residing at 39-33-76/2, MADHAVADHARA VUDA COLONY, VISAKHAPATNAM, AP changing my name from VEMURI PULLAIAH (OLD Name) to VEMURY PULLAIAH (New Name) s/o VEMURY SATYANARAYANA henceforth I am being called as VEMURY PULLAIAH (New Name) for all purposes.

**CHANGE OF NAME**

I, VEMURI KANAKA DURGA (Old Name) W/o VEMURY PULLAIAH, Residing at 39-33-76/2, MADHAVADHARA VUDA COLONY, VISAKHAPATNAM, AP changing my name from VEMURI KANAKA DURGA (OLD Name) to VEMURY KANAKA DURGA DEVI (New Name) W/o VEMURY PULLAIAH henceforth I am being called as VEMURY KANAKA DURGA DEVI (New Name) for all purposes.

**LASS OF PASSPORT**

I, BERI SURESH, S/o BERI APPA RAO, Residing at 2-111, GUDLAVANIPALEM, SAGAR NAGAR, VISAKHAPATNAM, AP 530045 hereby declare that I lost my original Passport No. G3864247,Issued on 11th SEPT, 2007 by Passport Office, Visakhapatnam, Valid upto: 10th SEPT, 2017 while I was traveling by motor cycle from my house Gudlavanipalem to Arilova Center, Visakhapatnam for taking Photostat copies, I tried my level to trace, but in vain. If any one found, please contact

**7095848949**


## మార్చి 2న సమాచార హక్కు చట్టంపై సమావేశం

గొలుగొండ : ప్రజాస్వామ్య పరిరక్షణ సమాచార హక్కు చట్టం పై మార్చి 2వ తేదీన పాయకరావుపేట మండల్ పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు సింహాద్రి రాము, ఎస్ఎస్.రామ్మూర్తి తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత నెల 19, 20 తేదీల్లో విజయవాడ రైల్వే కళాక్షేత్రంలో రాష్ట్ర అధ్యక్షులు కెవి.నారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంపై చర్చించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హాజరు కావాలని పేర్కొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే



భీమునిపట్నం : స్థానిక శ్రీ శ్రీ శ్రీ నూకాంబిక టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే ని ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు మైలపల్లి షణ్ముఖరావు, కె సత్య నారాయణలు పాల్గొన్నారు. ఈ సమావేశం లో అసోసియేషన్ అధ్యక్షుడు ఎం శ్రీను, మాట్లాడుతూ రెడీమేడ్ దుస్తులు వచ్చిన తరువాత టైల్స్ ఆదరణ తగ్గిందని టైలర్స్‌కు ప్రభుత్వం ఉపాధి కల్పించాలని కోరారు. ఇందులో సెకరెటరీ ఎం. హరి, జి.నారాయణ రావు, ఎస్. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సబ్బవరంలో టైలర్స్ డే వేడుకలు




సబ్బవరం : రెడీమేడ్ దుస్తులు రాకతో దర్జీలు ఉపాధి కరువైందని శ్రీ సాయి దుర్గ టైలర్స్ శివసేన సంఘ అధ్యక్షుడు అనకాపల్లి సోంబాబు పేర్కొన్నారు మండల కేంద్రంలోని స్థానిక రామాలయం వద్ద శుక్రవారం టైలర్స్ డే పురస్కరించుకొని మండలంలోని దర్జీలు ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సాయి దుర్గ టైల్స్ శివసేన అధ్యక్షుడు అనకాపల్లి సోం బాబు ,అచ్యుతరావు పాల్గొని కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అనకాపల్లి సోంబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత రెడీమేడ్ వైపు ఆకర్షితులు అవుతున్నారు దీంతో ధర్జీలు కు పని లేకుండా పోయిందని అన్నారు ఈ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారంతా పని లేక ఖాళీగా దర్శనమిస్తున్న రాని ఏడాదికి కేవలం నాలుగు నెలలే కాసంత పని మాత్రమే జరుగుతుందని అన్నారు. ఈ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి ప్రసాద్ అ చిన్న సోంబాబు, బాబురావు, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

## పంట పొలాలకు సాగునీరు అందించాలి




యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో పంట పొలాలకు సాగునీరు అందక వరి పంటలు ఎండిపోయాయి తక్షణమే అధికారులు చర్యలు చేపట్టాలని పరిపాలన అధికారి కార్యాలయంలో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో రైతులు వినతి పత్రం అందజేశారు స్థానిక పరిపాలన అధికారి కార్యాలయంలో సోమవారం నుండి శుక్రవారం వరకు నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమంలో దరియాల తిప్ప రైతులకు సాగునీరు అందించాలని వినతి పత్రం అందజేశారు పుదుచ్చేరిఅరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఆదేశాల మేరకు ప్రజా పనుల శాఖ అధికారులు యానం శివారు అరటి కాయలంక వద్ద పంపు హౌస్ నుండి తక్షణమే రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

ఈ మేరకు రైతులు అధికారులు నీటిని తరలించే విధంగా తగు సూచనలు సలహాల మేరకు చర్యలు చేపట్టారు పరిపాలనా అదికారి కార్యలయం వద్ద రైతులు ఎండిన వరి దుబ్బులతో ఆందోళన చేపట్టారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిడ్ల చందర్రావు, రైతు సంఘం అధ్యక్షుడు మల్లాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్ శాస్త్రవేత్తలు

### విశాఖ పాఠశాల కరస్పాండెంట్ గండిబోయిన అప్పలరాజు




అచ్యుతాపురం : విద్యార్థులలో దాగి ఉన్న మేధాశక్తి వల్ల రూపుదిద్దుకున్న ప్రయోగాలు వారిని భవిష్యత్ శాస్త్రవేత్తలుగా మారడానికి సైన్సు ప్రదర్శనలు ఉపయోగపడతాయని విశాఖ పాఠశాల కరస్పాండెంట్ గండిబోయిన అప్పలరాజు అన్నారు.

శుక్రవారం జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా స్థానిక విశాఖ పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన ప్రయోగాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వసంత, సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు విశాఖవాసులే బుద్ధి చెప్పారు



అనకాపల్లి : ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌రెడ్డి విశాఖ వచ్చినప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అడ్డుకున్న సంఘటన టీడీపీ నేతలకు గుర్తుకురాలేదా అంటూ వైసీపీ నాయకులు ఆళ్ల నాగేశ్వరరావు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. గురువారం చంద్రబాబును అడ్డుకుంటే ఎందుకు అంత ఇబ్బంది పడుతున్నారో అర్థంకావడంలేదన్నారు. ఎక్కడి నుంచో జనాన్ని తీసుకురావాల్సిన అవసం వైసీపీకిలేదన్నారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేయడం వలనే విశాఖ ప్రజలు చంద్రబాబును అడ్డుకునే ప్రయత్నం చేసారని చెప్పారు.

ఇది గ్రహించక లేనిపోని ప్రకటనలు గుప్పించడం తగదన్నారు. విశాఖ ప్రజలు రాజధానిని కోరు కుంట న్నారనడానికి గురువారం జరిగిన నిరసనే రుజువని చెప్పారు. ఇప్పటి కైన అభివృద్ధి అడ్డుకునే ప్రయత్నాలు ఆపాలని కోరారు.

### సైన్స్ ప్రయోగాలతో అలరించిన

## ప్రతిభ విద్యాలయం విద్యార్థులు



సబ్బవరం : జాతీయ సైన్స్ డే సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక ప్రతిభ విద్యాలయం లో శుక్రవారం ఘనంగా సైన్స్ వేడు కలు జరిగాయి. ప్రతిభ విద్యాలయం లోని 6, 7, 8 తరగతి విద్యార్థులు పలుం కాల సైన్స్ ప్రాజెక్ట్ లు తయారు చేశారు ఫిజిక్స్- 13 ప్రాజెక్టులు బయాలజీ -13 ప్రాజెక్టులు కెమిస్ట్రీ- 13 ప్రాజెక్టులు ఏర్పాటు చేశారు. చూపరులను బాగా ఆకట్టుకున్నాయి. ప్రతిభా విద్యాలయం కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ ,ప్రిన్సిపాల్ అన్ని జోసఫ్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులు తయారు చేసిన 39 రకాల ప్రాజెక్టులను డిమోను నిర్వహించారు ఈ సంద ర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో సైన్స్ స్ఫూర్తిని చాటడం వ్యాప్తి చేయడం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న మనం జరుపుకునే జాతీయ సైన్స్ డే ముఖ్య లక్ష్యం అని అన్నారు ప్రతిభావంతుడు విశిష్టత భారతదేశానికి సంబంధించిన ముఖ్యమైన సమస్యలు పరిష్కారంలో మిగతా దేశాలతో మన దేశాన్ని సజీవంగా నిలవడం లో వైజ్ఞానిక పరిశోధనలో ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో ఉందన్నారు. విజ్ఞానాన్ని పెంచుకునేందుకు ఉపయోగపడిన అనేక సైన్స్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కనకమహాలక్ష్మి, సైన్స్ టీచర్లు ఎం అనితజ్ఞానేశ్వరి, బోకం జ్యోష్ణ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఆవిష్కరణలకు ఆధ్యుడు సి.వి.రామన్



విశాఖపట్నం: ప్రపంచ సైన్స్ ఆవిష్కరణలకు ఆధ్యునిగా నిలిచి భారతదేశ విజ్ఞాన సారసత్వాన్ని దేశ, విదేశాలకు చాటి చెప్పిన మేధావి సర్ సి.వి.రామన్ అని విశ్రాంత ఏయూ ఫిజిక్స్ ప్రొఫెసర్ నెల్లూరు విక్రమ్ సింహపురి యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.వీరయ్య అన్నారు. వాల్తేరులోని కెడిపిఎం హైస్కూలులో కెడిపిఎం పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం 'జాతీయ సైన్స్ దినోత్సవం' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ప్రొఫెసర్ వి.వీరయ్య మాట్లాడుతూ...

ఈ ఏడాది ఫిబ్రవరి 28న 'జాతీయ సైన్స్ దినోత్సవం' సిద్ధాంత అంశంగా 'సైన్స్ రంగంలో మహిళలు'గా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి స్థాయి నుంచే ప్రాపంచిక విషయాల పట్ల అవగాహన పెంపు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల్లో వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతలకు ఆయన బహుమతి ప్రదానం చేశారు. అనంతరం ఆయనను సంఘం కార్యవర్గం ఘనంగా సన్మానించింది.

ఈ కార్యక్రమానికి కెడిపిఎం హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కదిరి రాము అధ్యక్షత వహించగా, కార్యదర్శి ఎంఎస్ఆర్ ప్రసాదరావు అతిథులకు స్వాగతం పలికారు. సంఘం గౌరవాధ్యక్షులు ఎస్.రాజగోపాలరావు, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు డి.ఎ. నాయుడు, సంఘం ప్రతినిధులు బి.వి.ఎన్. మూర్తి, సిహెచ్.వెంకట రావు, జి.వి.కాళీకుమార్, స్కూల్ సైన్స్ టీచర్ శ్రీదేవి వేదిక నలంకరించి ప్రసంగించారు. స్కూల్ విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనను తిలకించిన ప్రొ.వీరయ్య చిన్నారి మేధావులను అభినందించారు.

## వసుధఫార్మాలో మెడికల్ క్యాంపు

### మెడికల్ క్యాంపుకు కార్మికులు నుండి విశేష స్పందన




పరవాడ : కార్మికరాజ్యభీమా సంస్థ (ఇయస్ ఐసి) గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు రాష్ట్రమంతటా ఫిబ్రవరి24వతేదినుండి మార్చిపదివోతేదివరకు 68వవార్షికోత్సవ సందర్భంగా హెల్తఅవేర్నెస్ మరియు చెక్ అఫ్ క్యాంప్స్ చేయుచున్నప్రక్రియలో ప్యాక్టరీస్ డిపార్టుమెంట్ వైజాగ్ వారిఅద్వర్యంలో భీమావైద్యసేవలువిభాగం ,లేబర్ మరియుబాయిలర్లు ఆంధ్రప్రదేశ్ వారు శుక్రవారము పరవాడలో గల వసుధపార్మా కెమ్ లిమిటిడ్ లో ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటిచీఫ్ ఇనస్పెక్టర్ ఆఫ్ ప్యాక్టరీస్ ప్రసాద్ హజరైన్నారు.అనంతరము అయన ఈకార్యక్రమాన్నిఉద్దేశించి మాట్లడుతూ ఈమెడికల్ క్యాంపును 15రోజులుపాటు వివిధ కర్మాగారాలలో మరియు సంస్థలలో రాష్ట్రప్రభుత్వఅదేశాలుమేరకు నిర్వహిస్తున్నామనీ తెలిపారు.ఇయస్ ఐ సంస్థ అందించే వివిద రకాల సేవలు మరియు ప్రయోజనాలు గురించి తెలియపరిచారు. ఈమెడికల్ క్యాంపునిర్వహించడానికి అన్నివిదాలసహకరించిన వసుధపార్మాకెమ్ లిమిటెడ్ వారికి అభినందనలు తెలిపారు. ఈమెడికల్ క్యాంపుకు కార్మికులు వద్దనుండి విశేషస్పందన లభించింది.ఈక్యాంపుకు సుమారు 400మంది కార్మికులు, వసుధ మరియు విష్ణుకెమికల్స్ సంస్థలునుండి హజరై మెడికల్ సేవలును వినియోగించుకున్నారు. హెల్త్ చెక్ అఫ్ క్యాంపులో బాగంగా బేసిక్ స్క్రీనింగ్ ,ఈసిజీ, బిపీ,డాక్టర్ కాన్సల్టేషన్ మెదలగుసేవలును కార్మాకులు వినియోగించుకున్నారు. ఈమెడికల్ క్యాంపులో 12మంది డాక్టర్లు 20మంది పారామెడికల్ సిబ్బంది పాల్గోన్నారు.ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇయస్ ఐసి హస్పటల్ డాక్టర్ ఫణీంద్ర, గాజువాకఇయస్ ఐసి బ్రాంచిమేనేజర్ రఘునాద్ , విశాఖపట్నం అసిస్టెంట్ కమీషనర్ అఫ్ లేబర్ రమ్య,వసుధ పార్మా కెమ్ లిమిటెడ్ విశాఖపట్నం యూనిట్స్ డైరక్టర్ ప్రసాద్ రాజు,ప్లాంట్ హెడ్స్ వీర్రాజు, సాంబశివరావు తథితర్లు పాల్గోన్నారు.

### అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన

## స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సీతామహాలక్ష్మి



కంచరపాలెం : జీవీఎంసీ 40వ వార్డు పరిధి నరేంద్రనగర్ శంకువానిపాలెం అంగన్వాడీ కేంద్రాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శీత మహలక్ష్మి శుక్రవారం ఉదయం అక్స్మికంగా సందర్శించారు. ఈ మేరకు అంగన్వాడీ కేంద్రంలో వంటకాలు పరిశీలించిన ఆమే అసంతృప్తి వ్యక్తం చేసారు . అంగన్వాడీ కేంద్రం కార్యకర్త పనితీరు పై లబ్ది దారులు ఆమే దృష్టి కి తీసుకు వెళ్లడంతో కార్యకర్త పనితీరుపై విచారణ జరిపి లబ్ధిధారుల వివరణ తీసుకొని కార్యకర్త పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సెక్టర్ - 2 సూపర్ వైజర్ మానస ను అదేశించారు అంగన్వాడీ కేంద్రాలలో సిబ్బంది లబ్ది దారులతో స్నేహభావంతో మెలగాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విశాఖలో సరికొత్త కెటిఎం అడ్వెంచర్
# 390 మరియు కెటిఎం బిఎస్ బైక్స్ ఆవిష్కరణ




విశాఖపట్నం : అందరూ ఎంతగానో ఎదురు చూస్తున్న సరికొత్త కెటిఎం అడ్వెంచర్ 390 మోటర్ సైకిల్ ను రామాటాకీస్ రోడ్, కెటిఎం షోరూంలో నేడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ మేనేజింగ్ డైరక్టర్ తాళ్ళూరి పూర్ణచంద్రరావు విచ్చేసి, సరికొత్త కెటిఎం అడ్వెంచర్ 390 బైక్ ని ఆవిష్కరించారు. మరియు వరుణ్ బజాజ్ సి.ఇ.ఓ. శ్రీనివాస్ గారు, శ్రీ ప్రకాష్ గారు ఇందులో పాల్గొన్నారు.

పూర్తిగా ఆధునీకరించిన హుసావర్నా మరియు కెటిఎం షోరూంలను విశాఖపట్నం మరియు గాజువాకలలో ప్రారంభించారు. హుసావర్నా బుకింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి.

యూరోప్ లో నెంబర్.1 మోటార్ సైకిల్ బ్రాండ్, కెటీఎం, 2012లో భారతదేశంలో ఆవిష్కరించబడిన నాటి నుంచి అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న స్పోర్ట్స్ మోటార్ సైకిల్ బ్రాండ్గా నిలిచింది.కెటిఎం అడ్వెంచర్ 390లో, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్, లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్, ఫోర్ స్ట్రోక్ 373 సిసి ఇంజనను అమర్చారు. ఇది 43 హెచ్.పి పవర్ ని, 37 ఎన్.ఎం.టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. అలా లైట్ వెయిట్, స్టేబుల్ టెల్లిస్ ఫ్రేమ్, అల్యూమినియం హ్యాండిల్ బార్తో రూపొందించబడింది. డిజిటల్ డిస్ ప్లే, ముందర, వెనుక పుల్లీ అడ్జస్టబుల్ అపెక్స్ సస్పెన్షన్, ముందు భాగంలో 300 ఎం.ఎం. డిస్క్ వెనుకవైపు 230 ఎం.ఎం. డిస్క్ ను అమర్చారు.

ఈ సందర్భంగా వరుణ్ బజాజ్ సిఇఓ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, కెటిఎం బైకు ఎల్లప్పుడూ అత్యుత్తమ సామర్థంతో, ఆకర్షణీమైన ఎడ్జ్ డిజైన్ తో థ్రిల్లింగ్ రైడ్ అనుభూతిని అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుణ్ సిబ్బంది మరియు కస్టమర్లు పాల్గొన్నారు.

# రెడీమేడ్ దుస్తులు రాకతో టైలర్ జీవితాల్లో అంధకారం – కోటేశ్వరరావు





సబ్బవరం : రెడీమేడ్ దుస్తులు రాకతో దర్జీలు జీవితాలలో అంధకారం అయ్యిందని ఎస్ కోటేశ్వర రావు అన్నారు మండల కేంద్రంలోని స్థానిక రామా లయం వద్ద శుక్రవారం టైలర్స్ డే పురస్కరించుకొని ది సబ్బ వరం మండలం ప్రైమరీ టైలర్స్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ వారు ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరి గాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టైలర్స్ కి గురువైన ఎస్ కోటేశ్వరరావు, టైలర్ సంఘం అధ్యక్షుడు గోపి నర్సింగరావు పాల్గొని కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత రెడీమేడ్ వైపు ఆకర్షితులు అవుతున్నారు దీంతో ధర్జిలు కు పని లేకుండా పోయిందని అన్నారు. ఈ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారంతా పని లేక ఖాళీగా దర్శనమిస్తున్న రాని ఏడాదికి కేవలం నాలుగు నెలలే కాసంత పని మాత్రమే జరుగుతుందని అన్నారు.

ఈ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని కోరారు అనంతరం టైలర్స్ గురువు గారైన ఎస్ కోటేశ్వరావుకి మరో ఐదుగురు సీనియర్ టైలర్స్ కి ఘనంగా సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో సంగం ఉపాధ్యక్షుడు కే రాము సెక్రెటరీ గగనం శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ స్వర్ణ పూడి సన్యాసిరావు, క్యాషియర్ బత్తిన కనకరాజు ,నెల్లూరు కోటేశ్వరరావు, అప్పికొండ సొంబాబు కొమ్ము సత్తిబాబు అనకాపల్లి పైడిలింగం తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ హ్యాండ్ వాహనాల యజమాని పేరు బదిలీ

### - త్రీ టైర్స్ సాఫ్ట్‌వేర్‌లో మార్పు చేసుకోవాలి - ఉప రవాణా కమిషనర్ రాజరత్నం



కంచరపాలెం :సెకండ్ హ్యాండ్ వాహనాల యజమాని పేరు బదిలీ, ఫైనాన్స్ రద్దు ఇతర వాహనాలకు సంబందించి ఇతర వివ రాలు త్రీ టైర్స్ సాఫ్ట్ వేర్ లో మార్పు చేసుకోవాలని ఉప రవాణా కమిషనర్ రాజరత్నం పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్.అండ్.బి కూడలి రవాణాశాఖ కార్యలయంలో శుక్రవారం సాయంత్రం సెకండ్ హ్యాండ్ వాహనాలు విక్రయించే డీలర్ల మరియు, ఫైనాన్సియర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా డీలర్ల మరియు ఫైనాన్సి యర్ వద్ద గల సెకెండ్ హ్యాండ్ వాహనాలు వాహన యజమాని లేక వారి వద్ద ఉండిపోయిన వాహనాల యొక్క పనులు అనగా వాహన యజమాని పేరు బదిలీ, ఫైనాన్స్ రద్దు, ఫైనాన్స్ నమోదు కొరకు,క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఇతర పనులకు సంబందించి త్రీ టైర్స్ సాఫ్ట్ వేర్ లో మార్పు చూసుకునేందుకు పిబ్రవరి 28 వ తేది నుండి మార్చి 7 వ తేది వరకు ఆవకాశం కల్పించటం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని డీలర్లు మరియు ఫైనాన్షియర్లు సద్వినియోగం చేసుకొవాలని సూచించారు.

# క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన ట్రాఫిక్ సిఐ



అనకాపల్లి : విజయరామరాజుపే మరిడిమాంబ అమ్మవారి పండగ సందర్భంగా ఇటీవల నిర్వహించిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం జరిగింది. గురువారం రాత్రి విజయ రామరాజుపేటలో విజేతలకు అనకాపల్లి ట్రాఫిక్ సిఐ బహుమతులు అందజేసారు. వైసీపీ నాయకులు, పలకా ఎడ్యు కేషనల్ ట్రస్ట్ చైర్మన్ పలకా రవి యువ నాయ కులు ఉగ్గిన శ్రీనివాస్, ఆద్వ ర్యంలో జరిగిన జిల్లా స్దాయి క్రికెట్ పోటీలలో ప్రధమ ద్వితీయ, తృతీయ బహు మతు లను ఈసందర్బంగా అంద జేసారు. పలకా రవి మాట్లాడుతూ ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ ప్రోత్సాహంతో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలలో 52 జట్లు పాల్గొ న్నాయని వైద్య వారియర్స్ ప్రధమ బహుమతి పొందిందని, హరిపాలెం రెండవ బహుమతి పొందిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆడారి కుమారస్వామి, అల్లు త్రినాధ్, ఉగ్గిన నర్సింగరావు, ఉగ్గిన శ్రీను, పోలారపు త్రినాధ్, పిట్లిసన్యాశిరావు తదితరులు పాల్గొన్నారు.

## సబ్బవరం మండలానికి జాతీయ స్థాయి పురస్కారాలకు
# ఐదుగురు ఉపాధ్యాయులు ఎంపిక


ఆర్.అప్పలనాయుడు


ఇ.పార్వతి


వై.జ్యోతికుమారి


పి.అమలావతి

సబ్బవరం : సబ్బవరం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఐదుగురు ఉపాధ్యాయులును జాతీయ స్థాయి పురస్కారాలుకు ఎంపికయ్యారని స్థానిక ఎం ఈ ఓ మధుమూర్తి అన్నారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీ ఘజియాబాద్ కు చెందిన అరబిందో సొసైటీ వారు నిర్వహించిన ఇంప్రూవింగ్ ఎడ్యుకేషన్ క్వాలిటీ త్రూ జీరో ఇన్వెస్టిమెంట్ ఆఫ్ ఐడియాస్ కార్యక్రమంలో మండలానికి చెందిన ఐదుగురు ఉపాధ్యాయులు అవార్డుకు అర్హత సాధించారని పేర్కొన్నారు. ఈ అవార్డులకు రాష్ట్ర వ్యాప్తంగా 34 మంది ఉపాధ్యాయులు ఎంపిక చేయగా విశాఖ జిల్లా నుంచి పదిమంది ఎంపికయ్యారని అన్నారు సబ్బవరం మండలం నుంచి ఐదుగురు ఉపాధ్యాయులను ఎంపిక అయ్యారు ఎంపికైన ఉపాధ్యాయులకు ఈనెల 27 నుంచి మార్చి మూడో తేదీ వరకు జాతీయ స్థాయి సదస్సులో పురస్కారాలను కేంద్ర మానవవనరుల అభివ ృద్ధి శాఖ మంత్రి రమేష్ పోక్రేవాల్, కేంద్ర సమాచార ప్రచార శాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ , రాష్ట్ర హెఆర్డి మంత్రి సంజీవ్ దాత్ర చేతుల మీదగా అందుకుంటారని తెలియజేశారు జాతీయ స్థాయి పురస్కారాలకు ఎంపికైన ఉపాధ్యాయులు పి. అమలావతి (సబ్బవరం ప్రాథమిక పాఠశాల) వై .జ్యోతి కుమారి (రాయపూర్ అగ్రహారం) వై.ఎస్ వెంకట్రావు (జడ్పీ హైస్కూల్ ఆరిపాక) ఇ. పార్వతి (ఎంపియుపిఎస్ బంగారమ్మపాలెం) ఆర్. అప్పల నాయుడు( బంగారమ్మ పాలెంపాఠశాల) ఉన్నారు జాతీయ పురస్కారానికి ఎంపికైన ఉపాధ్యాయులకు ఎం ఈ ఓ మధు మూర్తి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో నేడు కిసాన్ మేళా



పెద్దాపురం : ఆచార్య న్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుభందంగా పెద్దాపురం లోని వ్యవసాయ పరిశోధన స్థానం అద్వర్యంలో ఈ నెల 29 న నిర్వహించనున్న కిసాన్ మేళా నిర్వహించబడుతుంది. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. వ్యవసాయ రంగంలో చేపట్టిన పరిశోధనల ఫలితాలను రైతుల ముంగిట్లోకి చేర్చే ఉద్దేశ్యంతో ఈ మేళ ఏర్పాటు చేయటం జరుగుతుంది. కొత్త వంగడాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన్ని రైతులకు వివరిం చడంతో పాటు వాటి ఫలితాలను ఈ మేళాలో' ప్రత్యక్షంగా చూపించనున్నారు.ఈ మేళాలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు కురసాల కన్నబాబు ముఖ్య అతిధిగా పాల్గొంటారు. వ్యవసాయ శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ హెచ్.అరుణ్ కుమార్, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్. దామోదర నాయుడు, పరిశోధన సంచాలకం, డాక్టర్. : ఎస్.రావు , విస్తరణ సంచాలకులు డాక్టర్. పి.రాంబాబు, గోదావరి మండల పరిశోధన సహా సంచాలకులు డాక్టర్. పి.వి.సత్యనారాయణ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, మారుటేరు శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, విద్యర్థులు పాల్గొంటారు. వ్యవసాయ అనుబంధ సంస్థల అధికారులు వారి వారి శాఖల తరుపున ప్రదర్శనలు ఏర్పాటు చేసి విజయ వంతమైన రైతుల గురించి మిగతా రైతులకు పరి చయం చేస్తారు. ప్రైవేటు రంగం లోని ఎరువులు, క్రిమి సంహారక మందులు, విత్తన కంపెనీల ప్రతినిధులు తమ ఉత్పత్తులు, నూతనంగా తయారుచేయబడిన ఉత్పత్తులు, వాటి ప్రయోజనాలు గురించి ఈ మేళాకు హాజరయ్యే రైతులకు వివరిస్తారు. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకు అందిస్తున్న సేవల గురించి వివరిస్తారు.జిల్లా లోని స్వచ్ఛంద సంస్థలు ఈ మేళా లో భాగం పంచుకొని సేంద్రీయ వ్యవసాయం మరియు వారి కార్యకలాపాల గురించి వివరించనున్నారు. వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు మేళాకు రానున్నారు. అధికారులు ప్రసంగించిన తరువాత రైతుల అనుభవాలను కూడా తోటి రైతులకు వివరించనున్నారు. ఈ అనుభవాలు రైతులకు, విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కాబట్టి అందరు ఈ కార్యక్రమం లో పాలుపంచుకునే అవకాశాన్ని సద్వినియోగ పరుచు కోవలిసిందిగా కోరడమైనది.

# జివియంసి పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




గాజువాక : పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం నగర పాలకసంస్థ ఉన్నత పాఠ శాలలో ప్రధానో పాధ్యాయులు ఆర్‌వివియస్ నాగభూషణం అధ్యక్షతన, పెట్రో పాక్ ఇంట ర్నేషనల్ మరియు కోరమండల్ వారి సౌజన్యంతో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సైన్సు ఎగ్జిబిషన్ నిర్వహించి, పాల్గొన్న విద్యా ర్థులకు అందరికి సుమారు 250 మొక్కలను బహు కరించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పెట్రో పాక్ ఇంటర్నేషనల్ ప్రొజెక్ట్ డైరెక్టర్ రమణమూర్తి పాల్గొని మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం యొక్క ప్రాముఖ్యత ను వివరించారు. అనంతరం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్న విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యస్.ఆర్ తమ్మిన భరత్, దేశెట్టి మౌనిక, నందమూరి ఫ్యాన్స్ సెక్రటరీ పోతాబత్తుల కన్న బాబు బర్రి కనకరాజు, కోరమాండల్ హెచ్ ఆర్ మేనేజర్ సూరజ్ శ్రీ కాంత్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ వలయంలో పెద్దాపురం ప్రజలు

### దడ పుట్టిస్తున్న దర్గా సెంటరు



పెద్దాపురం : పెద్దాపురంలో రవాణావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యంగా తయారు కావడంతో వాహనదారులు, ప్రజలు పట్టణంలో క్షణక్షణం తిరగవలసిన పరిస్థితి ఏర్పడినది. లక్ష జనాభా ఉండడం, పరిశ్రమలు, వ్యాపారాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యా లయాలు వలన నిరంతరం వాహనదారులు సకాలానికి చేరడానికి అష్టకష్టాలు పడడంతో రవాణా వ్యవస్థ పట్ల తీవ్ర అసంతృప్తిని వెలుబుచ్చుతున్నారు. పట్టణంలో దర్గాసెంటరు, మున్సిపల్ సెంటరు, ఆంజనేయస్వామి గుడి సెంటరు, వేములవారి సెంటర్, వెంకటేశ్వరస్వామి దేవాలయం సెంటరు, సినిమా సెంటరు ప్రధానమన సెంటర్లు. ఈ సెంటర్లలో ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ఈ ప్రాంతాలలో కనీసం ఆ సమయాలలో నియంత్రణ లేకపోవడం, మెయిన్‌రోడ్లపై రకరకాల వ్యాపారాలు గల తోపుడు బండ్లు, కార్లు, లారీలు, స్కూల్ బస్సులు, ఆటోలు ఒకేసారి రావడరంతో ట్రాఫిక్ సెంటర్లో పూర్తిగా స్తంభించడం వలన, గమనానికి చేరడానికి గంటల సమయం పడుతున్నది. ముఖ్యంగా ప్రధానమైన దర్గా సెంటరు పరిస్థితి మరింత దారుణంగా తయారైనదని అంటున్నారు. 4రోడ్ల కూడలి కావడం, 4 దిక్కులవైపు గల పట్టణాలు, గ్రామాలలో ప్రజలు నివసించడం వలన ఇదే దర్గా సెంటరు నుండి గమ్యానికి చేరడానికి కేంద్రం కావడం వలన దర్గాసెంటరులో ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, పలుమార్లు ప్రజలు మీడియా కోరినప్పటికి ఫలితం లేకపోవడం వలన ఈ సెంటర్లో క్షణక్షణం భయంతో బ్రతకవలసి వస్తుందని ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పోలీసువారు తక్షణం తగిన చర్యలు తీసుకోవాలని, ప్రమాదాల భారి నుండి ప్రజలను రక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## సన్ స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన

భీమునిపట్నం: ఈ రోజు రేపు రెండు రోజులు పాటు సన్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ జరగనున్నట్లు సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాసరావు తెలిపారు అయన విలేఖరులతో మాట్లాడుతూ ఇందులో 900 మంది విద్యార్థుల చే 225 ప్రాజెక్టులు ప్రదర్శించబడునని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి,ఉప విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమ్ కుమార్, మండల విద్యాశాఖాధికారి కె.ఎ బాలామణి లు పాల్గంటారని అన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ ను అందరూ వచ్చి తిలకించాలనీ ఆయన కోరారు.

## నేడు అన్నవరం దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారం నేడు(శనివారం)సాయంత్రం 3 గంటలకు సత్యగిరి కొండపైన గల అంజని కళ్యాణ మండపంలో చేస్తున్నట్లు ఆలయ పిఆర్వో కొండలరావు తెలిపారు.16 మంది సభ్యులు గల ఈ ధర్మకర్తల మండలిలో పాలకమండలి చైర్మెన్ గా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఐ.వి.రోహిత్,ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి.సత్యనారాయణ వ్యవహరిస్తారు.ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిధిగా టీటీడీ చైర్మెన్ వైవీ.సుబ్బారెడ్డి హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

## వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హోమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు.ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యహ వచనం,అమ్మవారికి మూల,మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను ముత్య.వెంకట్రావు, కొంపెల్ల.మూర్తి,కూచిబొట్ల. ప్రసాద్ మరియు వేదపండితులు,అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,ఆలయ సిబ్బంది, భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

# యానం సమస్యలపై ఓపెన్ హౌస్‌కి వెళ్తా

### మంత్రి మల్లాడి

యానాంః కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి , యానాం వ్యాప్తంగా ఉన్నటువంటి పలు సమస్యలు పరిష్కారం కోరుతూ సామాన్య మానవుడిలాప్రజల తో పాటు పుదుచ్చేరి గవర్నర్ కిరణ్ బేడీ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమంలో సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందిస్తానని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఈ మేరకు స్థానిక విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ అభివృద్ధి సంక్షేమానికి సంబంధించిన పలు ఫైల్స్ జారీ చేయడంలో ఆటంకాలను కలిగిస్తున్నారని అధికారికంగా సిఫార్సు చేస్తున్నటువంటి ఫైల్స్ నిలిపి వేస్తున్నారని అందుకే సామాన్య ప్రజలతో కలిసి క్యూలైన్లో నిలబడి తన పోర్టుఫోలియో కి సంబందించిన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందిస్తానని ఆయన అన్నారు ప్రధానంగా గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థ సముద్ర ంలో నిర్వహించిన కార్యకలాపాలు సమయంలో ఉపాధి కోల్పోయిన యానాం మత్స్యకారులకు అందించవలసిన పరిహారం, ఠాగూర్ కల్చరల్ సెంటర్ ,ఇంజనీరింగ్ కళాశాల, ఆయుష్ ఆసుపత్రి ,జిప్మ ర్ బ్రాంచ్ఆసుపత్రి నిర్మాణం 1400 వందల గృహాలకు నోటీసులు తదితర సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం సాయంత్రం 5 గంటలకు ఓపెన్ హౌస్ లో గవర్నర్ బంగ్లా లో వినతి పత్రం అందిస్తానని అన్నారు ఈ విధంగానైనా సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తున్నట్లు తెలిపారు.

## రొయ్యల పెంపకంపై మత్స్యకారులకు అవగాహన సదస్సు

యానాంః నియోజకవర్గంలో ఉప్పునీటి రొయ్యల పెంపకం పై మత్స్యకారులకు , ఆక్వా రైతులకు అటఎఎ ,ఎజూవఝ సంస్థలకు సంబంధించిన అధికారులతో మార్చి రెండో తేదీన అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు యానం మత్స శాఖ అధికారి గొంతయ్య ఓ ప్రకటనలో తెలిపారు స్థానిక మహాత్మా గాంధీ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సర్వ శిక్ష అభియాన్ సమావేశపుహాలో స్థానిక మత్స్యకారులకు , ఆక్వా సాగు చేసే రైతులకు యాంటీబయోటిక్ వాడకంపై కలిగే నష్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించనునట్లు తెలిపారు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు

## యూనివర్శల్ పబ్లిక్ స్కూల్‌లోని సైన్స్ డే



విశాఖపట్నం: సైన్స్ డే (సృజనోత్సవం) సందర్భంగా టౌన్ కొత్తరోడ్‌లోగల యూనివర్శల్ పబ్లిక్ స్కూల్‌లోని హైస్కూల్ విద్యార్థు చాలా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు తరగతులలో నేర్చుకున్న భౌతిక, రసాయన, వృక్ష, జంతు శాస్త్రాలోని వివిధ నమూనాను తయారు చేసి ప్రదర్శించారు. వాటిలో గుండె, ఊపిరితిత్తు, మూత్రపిండా పనితీరు, రిమోట్ లైట్, సీవేజ్ వాటర్ ట్రీట్‌మెంట్, హైడ్రోఫోనిక్ ఫార్మింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులో సృజనాత్మకతను పెంపొందించటమే తమ పాఠశాక్ష్యమని పేర్కొన్నారు.

## యాక్సిస్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో మహిళల స్వీయ రక్షణ కార్యక్రమం



విశాఖపట్నం: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ మరియు యాక్సిస్ బ్యాంక్ వారి సౌజన్యంతో మహిళల స్వీయ రక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

ఇందులో భాగముగా దిశా కరపత్రం ఇచ్చి అందులోని విషయాలను వివరించడం జరిగినది. విద్యార్థిను లకు దిశా యాప్ కోసం అందులోని ఎస్ఓఎస్ బటన్ కోసం వివరించడంజరిగినది. వారి స్వీయ రక్షణ కోసం తీసుకోవలసిన పనులను తెలపడ˘ముతో పాటూ కరాటే నందలి వివిధ స్వీయ రక్షణ విధానాలను చూపించడం జరిగినది.

ఈ కార్యక్రమము లో ఏ.డి.సి.పి (అడ్మిన్) శ్రీ ఎం.రజిని తో పాటూ ,యాక్సిస్ బ్యాంక్ అధికారులు , వుమెన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశ్నే ప్రగతికి మూలం

### డాక్టర్ ప్రసాద్

కాకినాడ: ప్రతి విద్యార్థి తనకు తాను ప్రశ్నించుకున్ననాడే ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారన్నారు ఆంధ్రప్రదేశ్ పాఠ్యాంశాల పునః పరిశీలనా కమిటీ రాష్ట్ర సమన్వయ కర్త డాక్టర్ సి.ఎ.ప్రసాద్. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రమణయ్యపేట మునిసిపల్ కార్పొరేషన్ ప్రైమరీ స్కూల్ లో రేడియో అల 90.8 ఎఫ్. ఎం మరియు వుమెన్ ఎంపవర్మెంట్ ట్రస్ట్ సహకారంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చల్లగళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన డాక్టర్ ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదులలో మౌనాన్ని వీడాలన్నారు. ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను విద్యార్థులు తార్కిక కోణంలో ఆలోచిస్తే అన్ని రంగాలలో ప్రగతి సాధించ గలుగుతారన్నారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖపట్నం గ్రామానికి చెందిన ఎస్.వి.ఎస్.ప్రసాద్ రావు రూ.1,00,001/- విరాళమును దేవస్థానం ఈవో వి.త్రినాధరావు కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి శ్రీ స్వామివారి కళ్యాణం రోజున కొమరగిరి.సమన్వత పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.

## ఘనంగా శ్రీ శ్రేష్ఠ విద్యాభవన్ లో సైన్స్ దినోత్సవ వేడుకలు

**- సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్**

**- కాకినాడ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వంగా.గీతా విశ్వనాథ్**



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక గ్రామ శివారున గల శ్రేష్ఠ విద్యా భవన్ నందు శుక్రవారం ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ సైన్స్ దినోత్సవాలలో భాగంగా సుమారు 300 కు పైగా శాస్త్రవేత్తలు,పరిశోధకుల చిత్ర పటాలను మరియు వారియొక్క వైజ్ఞానిక ఆవిష్కరణలను విద్యార్థులకు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో అగ్గి పెట్టి నుండి రైలు పట్టా వరకు,గుండు సూది నుండి విమానం వరకు,పీచుమిఠాయి నుండి అంతరిక్ష ఉపగ్రహం వరకు కనుగొన్న శాస్త్రవేత్తల ఫోటో ఎగ్జిబిషన్ ను స్కూలు నందు ప్రదర్శనలో ఉంచారు.ఈ ఎగ్జిబిషన్ ప్రోగ్రామ్ లో ఉన్న వివిధ శాస్త్రవేత్తల ఫోటోలను వారు కనుగొన్న వస్తువులను ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్,కాకినాడ పార్లమెంటు సభ్యులు శ్రీమతి వంగా.గీతా విశ్వనాథ్ మరియు ఇతర ప్రముఖులు,వివిధ పాఠశాలల నుండి వచ్చిన వేలాది మంది విద్యార్థులు ఈ ప్రదర్శనను ఆశక్తిగా తిలకించి తెలియని అనేక విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఇటువంటి ప్రదర్శన జిల్లాలోనే ప్రధమమని,ఇటువంటి ప్రదర్శనను ఏర్పాటు చేయడం అన్నది చాలా అరుదని పుర ప్రముఖులు అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ సమాజ అభ్యున్నతికి సైన్స్ ఎంతో అవసరమని,విద్యార్థులలో చదువు పట్ల ఆశక్తిని పెంచే విదంగా శ్రీ శ్రేష్ఠ విద్యా భవన్ వారు అనేక వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.అదేవిధంగా కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వినయం,సమాజసేవ,ధైర్యం,కృషి,పట్టుదల ఎంతో అవసరమని తెలిపారు.ఇంతటి మంచి ప్రోగ్రామ్ ను ప్రదర్శించిన శ్రేష్ఠ విద్యా భవన్ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మెన్ జి.వెంకట్రాజు,కరస్పాండెంట్ రమేష్,ప్రిన్సిపల్ సూరిబాబు,వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాలల మహా యుద్ధభేరి విజయవంతం చేయాలి

**రాష్ట్ర మాల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నక్కా రాజశేఖర్**



కాకినాడ : ఆంధ్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కొండబాబు సారధ్యంలో మార్చి1న కాకినాడ ఆనందభారతి మైదానంలో జరుప తలపెట్టిన మాలల యుద్ధభేరి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని రాష్ట్ర మాల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నక్కా రాజశేఖర్ పిలుపు నిచ్చారు.ఆర్అండ్ బి అతిధిగృహం జిల్లా మాల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి.సత్యానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు నేతలు పాల్గొనే ఈ సమావేశంలో దళిత ఉద్యోగులు భారీ స్థాయిలో హాజరు కావాలన్నారు. ఇటీవల విడుదలైన ఎస్సీ ఎస్టీ ప్రభుత్వ ఉద్యోగుల నియామక ,పదోన్నతులలో రిజర్వేషన్‌లు పాటించాల్సిన అవసరం లేదన్న తీర్పును ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా మాల మహానాడు నాయకులు ఉద్యోగులు ఎం.మనోజ్ఞ, జాన్సీ,నూకరాజు,ఎస్.చిరంజీవి,ఎన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ శాస్త్రవేత్తలుగా నిలవండి

**- క్రమశిక్షణ లేని విద్య నిష్ఫలం - లక్ష్యంలేని వాడే నిజమైన పేదవాడు**

**వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**




ఆంధ్ర విశ్వకళాపరిషత్ : భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఏయూ విద్యార్థులు నిలవాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఏయూ స్నాతకోత్సవ మందిరంలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమిశిక్షణ లేని విద్య నిష్ఫలమన్నారు. నేటి సమాజంలో లక్ష్యాన్ని ఏర్పరచుకోనివారే నిజమైన పేదవాడన్నారు. లక్ష్యం ఏర్పరచుకుని, దాన్ని సాధించే నమ్మకాన్ని పెంచుకోవాలని సూచించారు. దేశంలో పేదరికం, నిరక్ష్యరాస్యత, మూఢనమ్మకాలను రూపుమాపే శక్తి సైన్స్‌కు మాత్రమే ఉందన్నారు. కష్టించే తత్వం కలిగిన వారికి మెరుగైన భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతీ విద్యార్థి తనకంటూ ఒక ప్రత్యేక చరిత్రను సృష్టించుకోవాలని సూచించారు.

మాజీ డీజీపీ ఎన్.సాంబశివ రావు మాట్లాడుతూ శాస్త్రవేత్తల ఆవిష్కరణల వెనకున్న కష్టాన్ని తెలుసుకునే ప్రయత్నం జరగాలన్నారు. లోతైన అధ్యయనంతో విస్తృత అవగాహన ఏర్పడుతుందన్నారు. ప్రపంచంలో ఎంతోమంది శాస్త్రవేత్తలు తగిన గుర్తింపు లేకుండా కాలగ మనంలో కలసిపోయారని, వారి ఆవిష్కరణలు భవిష్యత్తులో శాస్త్ర విజ్ఞాన వికాసానికి ఎంతో ఉపకరించాయని పలు ఉదాహరణలతో వివరించారు.

ఆకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు మాట్లాడుతూ ప్రజలకు శాస్త్రీయ ఆలోచనల పట్ల అవగాహన కల్పించడానికి సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యార్థులు తమలో శాస్త్రీయ జిజ్ఞాసను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ శాస్త్రీయ ఆవిష్కరణలకు మెరుగైన జీవనానికి ఉపకరిస్తాయన్నారు.

సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు మాట్లాడుతూ శాస్త్రీయ అంశాలలో మహిళలు అంశంపై ఈ సంవత్సరం వేడుకలు నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలను నిర్వహించి, బహుమతులను ప్రధానం చేయడం జరుగుతోందన్నారు.



## శ్రీ శారదా స్కూల్ నందు ఘనంగా సైన్స్ మరియు గ్రాడ్యుయేషన్ వేడుకలు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న శ్రీ శారదా విద్యాలయం నందు నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసే విధంగా పిల్లలు వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిషన్ ప్రాజెక్టును ప్రదర్శించారు.

వీటిలో ముఖ్యంగా సోలార్ ప్రాజెక్టు మరియు బోరు బావిలో పడిన ప్లివాడిని బయటకు తీసే విధానం పలువురిని అబ్బురపరిచాయి.ప్రత్యాఖ బౌదిక శాస్త్రవేత్త సి.వి.రామన్ గురించి ఆయన కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ గురించి పిల్లలకు స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ వర్మ వివరించారు.అదేవిధంగా కిడ్స్ కాన్వోకేషన్ కూడా ఆహుతులను ఆకట్టుకుంది. అలాగే పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.పిల్లలు అందరూ అనుకున్న లక్ష్యములను సాధించాలని,దానికి తొలిమెట్టు ఈ కన్వోకేషన్ కార్యక్రమం అని ప్రిన్సిపల్ బోనగిరి.శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఇటి.సురేష్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం దేవస్థానం బోర్డు సభ్యునిగా కృష్ణారెడ్డి

### నేడు ప్రమాణ స్వీకారోత్సవం



కాకినాడ: ప్రముఖ పుణ్యక్షేత్రం విశాఖ జిల్లా శ్రీవరహా లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం సింహాచలం బోర్డు మెంబరుగా కాకినాడకు చెందిన నల్లమిల్లి కృష్ణా రెడ్డిని నియమించారు. ఈమేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వి. ఉషారాణి ఉత్తర్వులు జారీ చేసారు.రాష్ట్రంలోనే ఎంతో పేరుగాంచిన సింహాచలం బోర్డు మెంబర్‌గా తనను నియమించడం చాలా సంతోషంగా ఉందనిఈ బాధ్యతలు ఈనెల 29శనివారం పదవీప్రమాణం చేయనున్నట్లు కృష్ణారెడ్డి తెలిపారు.తనపై నమ్మకంతో దేవస్థానం బోర్డు మెంబరుగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహనరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. దీనికి సహకరించిన వైవి.సుబ్బారెడ్డి, కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డికి కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థానం సభ్యునిగా నల్లమిల్లి కృష్ణా రెడ్డి నియామకం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# కెమికల్ వ్యర్థాల తొలగింపు

## విజయభాను వార్తకు స్పందన



కెమికల్ వ్యర్థాలు తొలగించక ముందు...



కెమికల్ వ్యర్థాలు తొలగించిన తరువాత...


8 విజయభాను విశాఖపట్నం, మంగళవారం 25 ఫిబ్రవరి 2020

ఏయూ ప్రతిష్ఠకు ప్రాణాంతకంగా మారిన 'కెమికల్' విభాగం

- కెమికల్ వ్యర్థాలతో దుర్గంధభరితంగా ఇంజనీరింగ్ గ్రౌండ్, పరిసర ప్రాంతాలు
- విద్యార్థులకు, పాదచారులకు వ్యాపిస్తున్న ప్రాణాంతక వ్యాధులు
- సల్ఫ్యూరిక్ యాసిడ్ వ్యర్థాల గాలి సోకి శ్వాసకోస వ్యాధులు
- ఈ వర్థాల రేడియేషన్ వలన చెట్లు మొలవక నిర్వీర్యమౌతున్న పచ్చదనం
- అంతర్జాతీయ బ్రాండింగ్‌లో నెం.1 స్థానంగా నిలబెట్టాలన్న పూర్వవిద్యార్థుల కలలు కల్లలేనా!?
- నగరానికి దూరంగా కెమికల్ విభాగాలను తరలించాలని పలువురి సూచనలు
- ఫిర్యాదులు చేస్తున్న విద్యార్థులు, క్రీడాకారులు, పాదచారులు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న కెమికల్ విభాగం అధికారులు



విశాఖ సిటీ : ప్రతిష్ఠాత్మకమైన ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్ మైదాన ప్రాంతంలో (విద్యార్థులు స్టడీ సర్కిల్, వాకింగ్ ట్రాక్) ఏయూ కెమికల్ ఇంజనీరింగ్ విభాగం, ఇంజనీరింగ్ కెమిస్ట్రీ ల్యాబ్ యొక్క వ్యర్థాలను ఇంజనీరింగ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలలో ఆరుబయట బహిరంగ ప్రదేశంలో పడవేయడంతో వ్యర్థాలనుంచి వెలువడే దుర్గంధభరితమైన విషవాయువులు వెలువడడంతో విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయంటూ ఈ నెల 25వ తేదీన **విజయభాను** దినపత్రికలో ఏయూ ప్రతిష్టకు ప్రాణాంతకంగా మారిన కెమికల్ విభాగం అనే వార్త పూర్తి ఆధారలతో ప్రచురించిన విషయం విదితమే. ఈ వార్తకు స్పందించిన ఏయూ పైఅధికారులు సంబంధిత విభాగాల అధిపతులతో తక్షణ సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు జారీచేశారు. వెంటనే ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. పేరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కెమిస్ట్రీ ప్రొ. పాల్ డగ్లస్ ఆయా ప్రాంతాలను పరిశీలించి జేసీబీతో కెమికల్ వ్యర్థాలను తొలగింపచేశారు. ఇక ముందు ఎటువంటి అశ్రద్ధ కనబరచకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఏయూ అధికారులు విజయభానుకు తెలియజేశారు.

విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇటువంటి సమస్యపై **విజయభాను** దినపత్రిక తనదైన శైలిలో స్పందించినందుకు పలువురు తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.



కెమికల్ వ్యర్థాలు తొలగించక ముందు...



కెమికల్ వ్యర్థాలు తొలగించిన తరువాత...



కెమికల్ వ్యర్థాలు తొలగించక ముందు...



కెమికల్ వ్యర్థాలు తొలగించిన తరువాత...

# జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి కృషి చేయాలి

## రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. శ్రీకాకుళం బాలురు, బాలికల క్రికెట్ సంఘం అధ్యక్షునిగా తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్ శుక్ర వారం పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం శ్రీకాకుళం సన్ రైజ్ హోటల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏపి శాసనసభపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ క్రీడాకారులు, కళాకారులకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందన్నారు. క్రీడా, కళారంగానికి అది గర్వకారణమన్నారు. ప్రతి ఒక్కరూ కొంత సమయం మైదానంలో వెచ్చించడం వలన ఆరోగ్యంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ప్రతి రోజు నడక, వ్యాయామం విధిగా చేపడతానని తద్వారా ఇప్పటి వరకు ఎటువంటి రుగ్మతలకు లోనుకాలేదని ఆయన తెలిపారు. చిరంజీవి నాగ్ జిల్లా క్రికెట్ బాధ్యలను చేపట్టారని, సమర్థవంతమైన నాయకత్వం అందించి ప్రతిఫలాలు చూపించాలన్నారు. వివాదాల జోలికి వెళ్ళరాదని ఆయన సూచించారు. అద్భుతాలను సృష్టించే ఆలోచన రావాలని, గమ్యాన్ని నిర్ధేశించుకోవాలని తదనుగుణంగా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు. ప్రతి రంగంలో ప్రతిభ చూపించనవారే నాయకులు అన్నారు.

శ్రీకాకుళం బాలురు, బాలికల క్రికెట్ సంఘం అధ్యక్షునిగా తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవినాగ్ మాట్లాడుతూ క్రికెట్ అంటే అభిమానం అన్నారు. చిన్నప్పటి నుండే క్రికెట్ లో ఉంటూ క్రికెట్ శ్వాసగా బ్రతికామన్నారు. జిల్లా క్రికెట్ అభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవి నాగ్‌కు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు, డిసిసిబి అధ్యక్షులు పాలవలస విక్రాంత్, శ్రీకాకుళం పార్లమెంటరీ అధ్యక్షుడు దువ్వాడ శ్రీను, ఆంధ్రా క్రికెట్ సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎం.వి.శివా రెడ్డి, ఆంధ్రా క్రికెట్ ఆపరేషన్స్ డైరక్టర్ మరియు భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు వై.వేణుగోపాల రావు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ ఎస్.గోపీనాథ్ రెడ్డి, జిల్లా క్రికెట్ సంఘం ఉపాధ్యక్షులు బోయిన రమేష్, పి.సూర్యారావు, కార్యదర్శి జె.వి.భాస్కర రావు, సంయుక్త కార్యదర్శి వి.కీర్తికుమార్, టి.వి.రమణ, ట్రెజరర్ జి.గిరిధర రావు, సభ్యులు బి.వి.రవిశంకర్, ఐ.డి.ప్రసాద్, ఎన్.ఈశ్వర రావు, ఐ.చంద్రభూషణ్, ఎస్.పాపారావు, వైకాపా అధికార ప్రతినిధి కొండారాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పధాలతో సమాజ ప్రగతి

### ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రా రెడ్డి




ఆంధ్ర విశ్వకళాపరిషత్ : శాస్త్రీయ దృక్పధాలతో సమాజ ప్రగతి సాధ్యపడుతుందని ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు, ఆవిష్కరణలతో ముందుకు సాగాలన్నారు. అనంతరం భూ భౌతిక శాస్త్రంలోని సి.వి రామన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఆవిష్కర్తగా మారాలన్నారు. తద్వారా దేశ శాస్త్రీయ విజ్ఞానం మరింత విస్తృతం అవుతుందన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, సైన్స్ కళాశాలప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు, ఏపిసెట్ కన్వీనర్ ఆచార్య కె.శ్రీనివాస రావు పెద్దసంఖ్యలో ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. వర్సిటీ తరపున ఆచార్య హేమచంద్రా రెడ్డిని వీసీ సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.

# ఏపీ సీఎంగా వైఎస్ జగన్ కలకాలం కొనసాగాలి

- హజ్మీర్ షరిఫ్‌కు చాదర్ సమర్పించిన ముఖ్యమంత్రి వైఎస్. జగన్ ....
- వైకాపా పార్లమెంట్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు బర్కత్ అలీకి అప్పగించిన అజ్మీర్ చాదర్



కంచరపాలెం : హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గా షరీఫ్ హజ్రత్ మజార్ షరిఫ్ వద్ద అజ్మీర్ షరిఫ్‌కు చాదర్‌ను సమర్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ .జగన్ విశాఖ వైస్సార్సీపీ పార్లమెంట్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు బర్కత్ అలీకి అజ్మీర్ చాదర్‌ను అప్పగించారు. ఈమేరకు విజయవాడ ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం విశాఖపట్నం పార్లమెంట్ సభ్యుడు ఎం.వి.వి. సత్య నారాయణ, ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి కె.కె.రాజు, సమక్షంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి అనంతరం ముఖ్యమంత్రి జగన్ బర్కత్ అలీకి చాదర్ (పవిత్ర వస్త్రం) అందజేశారు. ఈమేరకు మార్చి 2వ తేదీన అజ్మీర్ దర్గా షరిఫ్ వద్ద నిర్వహించనున్న హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ జన్మదిన వేడుకలలో పాల్గొని హజ్రత్ మజార్ షరిఫ్ వద్ద చాదర్ (పవిత్ర వస్త్రం) సమర్పిస్తామని బర్కత్ అలీ తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కలకాలం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కొనసాగాలని కోరుతూ ప్రతీ సంవత్సరం మర్రిపాలెం వద్ద చాదర్ చందనోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తునామని బర్కత్ అలీ అన్నారు. కార్యక్రమంలో యువజన రాష్ట్ర కార్యదర్శి ఆళ్ల శివగణేష్, వై.సి.పి. నగర సంయుక్త కార్యదర్శి నాజిమ్ అబ్బాస్, ఉత్తర నియోజక వర్గం సోషల్ మీడియా ఇన్‌చార్జి కొట్యాడ సూర్యనారాయణ (సూర్య) తదితరులు పాల్గొన్నారు.



చాదర్ సమర్పించిన అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజును ప్రత్యేకంగా అభినందించారు. ఉత్తరాంధ్ర ద్రోహిగా పేరుగాంచిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విశాఖ పర్యటనను అడ్డుకునేందుకు అన్నీ తానై ఉద్యమాన్ని నడిపించిన కె.కె. రాజును ఉద్యమవీరుడుగా వైఎస్ జగన్ కొనియాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఆటంకం కలిగించిన వారు ఎంతటివారైనా ఉపేక్షించవద్దని జగన్ పిలుపునిచ్చారు. అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని కె.కె. రాజుకు పలు సూచనలు చేశారు. చిత్రంలో విశాఖ యంపీ ఎంవివి సత్యనారాయణ తదితరులున్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com